

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 449 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 18 జూన్ 2025 | వెల : 4/-



## వెలుగులోకి సంచలన విషయాలు

## ఇది హేయమైన చర్య.. కేటీఆర్ సిగ్గుతో



### వెయ్యి మంది ఫోన్లు ట్యాపింగ్

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నేతలపై ప్రధానంగా ఫోకస్

అక్రమంలో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఫోన్లను సైతం ట్యాప్

ప్రతి అంశం నాటి ఏపీ సీఎం, ఆమె సోదరుడు వైఎస్ జగన్‌కు చేరవేసినట్లు సమాచారం.

సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం.

మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్

రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది.

- ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా ఉండలనే చెడు ఆలోచనతో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారు.
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారు.
- కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారు.



## నా రాజీనామా కోరే నైతిక హక్కు మీకు లేదు

- బీజేపీపై కర్ణాటక సీఎం ఫైర్
- మహాకుంభమేళా తొక్కిసలాటలో 30 మంది మరణించారని, అందుకు బాధ్యత వహిస్తూ అక్కడి సీఎం రాజీనామా చేశారా..?
- అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో 241 మంది ప్రాణాలు కోల్పోయారని అందుకు బాధ్యత వహిస్తూ ఎవరు రాజీనామా చేశారు

## ప్రభుత్వంపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- ప్రజల సమస్యలపై నిరంతరం కృషి చేసే ప్రజా ప్రతినిధులు ఉండటం ఈ ప్రాంత ప్రజల అదృష్టం
- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంట్ ఉండదని బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేశారు.
- విద్యుత్‌కి అంతరాయం లేకుండా అందజేస్తున్నాం



జయశంకర్ భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్రాన్ని ఒక పక్క అభివృద్ధి చేస్తుంటే బీఆర్ఎస్ నేతలు మాత్రం తమ ప్రభుత్వంపై గగ్గోలు పెడుతున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు డబుల్ బెడ్ రూం ఇళ్లు, వడ్డీ లేని రుణాలు, ఉచిత విద్యుత్, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు కల్పించలేక పోయిందని ప్రశ్నించారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గోరికొత్తపల్లి మండలం చెన్నాపూర్ గ్రామంలో విద్యుత్ ఉప కేంద్రాన్ని మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో భట్టి విక్రమార్క మాట్లాడారు. ప్రజల సమస్యలపై నిరంతరం కృషి - మిగతా3లో



## భాషల ఆధారంగా దేశాన్ని విభజించలేం

- భారత్ ఆకాంక్షలతో కూడుకున్న దేశం
- భాషల ఆధారంగా విభజన జరగడం సరికాదు
- ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్
- దేశ భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని, భాషా వివాదం నుంచి బయటపడాలి

## బనకచర్ల వ్యవహారం.. నేడు ఎంపీలతో సమావేశం

- నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- లింక్‌ప్రాజెక్టు విషయంలో తదుపరి అనుసరించాల్సిన కార్యాచరణ కోసం తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు

హైదరాబాద్

గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో తదుపరి అనుసరించాల్సిన కార్యాచరణ కోసం తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసింది. బుధవారం సాయంత్రం 4 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి- మిగతా3లో



## ఇరాన్ అణుకార్యక్రమం.. 'నిజమైన ముగింపే' కావాలి

- కాల్పుల విరమణ కాదు.. ట్రంప్ రియల్ ఎండ్ వ్యాఖ్యలు
- "ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి కృషి చేస్తానని నేను చెప్పలేదు.
- దీనికి కచ్చితంగా ఓ నిజమైన ముగింపు ఉండాలి
- ఇరాన్ పూర్తిగా విరమించుకునేలా ఉండాలి"





## ఇరాన్ బ్యాంకింగ్ వ్యవస్థపైనా ఇజ్రాయెల్ దెబ్బ!

- ఇరాన్ అణు స్థావరాలపై క్షిపణుల వర్షం
- ఆ దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థను కూడా దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తోంది
- ఇరాన్‌లో అతిపెద్ద బ్యాంక్ సెఫా బ్యాంక్‌పై ఇజ్రాయెల్ హ్యాకర్లు సైబర్ దాడికి పాల్పడినట్లు అక్కడి మీడియా వెబ్‌సైట్లలో కథనాలు

## త్వరలో రూ.1,800కోట్లతో ఉపాధి హామీ పనులు



- పంచాయతీరాజ్, గ్రామాణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క
- ఈ సారి అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యం
- ఈ ఏడాది మండలానికి రెండు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 1440 పంచాయతీ కార్యాలయాలు, మరో 1400 అంగన్వాడీ భవనాలు

హైదరాబాద్

తెలంగాణ వ్యాప్తంగా త్వరలో ఉపాధి హామీ పనులు ప్రారంభిస్తున్నట్లు పంచాయతీరాజ్, గ్రామాణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఉపాధి హామీ కింద రూ. 1,800కోట్ల పనులు మంజూరు చేశామని, ఈ సారి అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. తన శాఖలో అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, ఇతర పెండింగ్ అంశాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది మండలానికి రెండు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 1440 పంచాయతీ కార్యాలయాలు, మరో 1400 అంగన్వాడీ భవనాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు. నెలవారీగా లక్ష్యాలను నిర్దేశించుకొని పనులు చేయాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. ఎంపీడీవోల బదిలీలు, వాహనాల అలవెన్స్‌లకు సంబంధించిన ఫైళ్లకు రెండ్రోజుల్లో క్లియరెన్స్ వస్తుందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో విధానాన్ని అధ్యయనం చేసేందుకు అధికారుల్ని పంపించనున్నట్లు తెలిపారు. భవనాల నిర్మాణాల కోసం 15 రోజుల్లో టెండర్లు వేసేలా - మిగతా3లో

# ఇరాన్‌లో ఏదో జరగబోతోంది.. సిట్యుయేషన్ రూమ్‌కు ట్రంప్!

**ఇంటర్నెట్‌డెస్క్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హడావుడిగా జీ7 వేదికను వీడి అమెరికాకు తిరుగు ప్రయాణం కావడంతో.. సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. టెహ్రాన్ గగనతలాన్ని పూర్తిగా ఆధీనంలోకి తీసుకొన్నామని ఇజ్రాయెల్ ప్రకటించిన వేళ.. ఈ పరిణామాలు చోటుచేసుకొన్నాయి. ఆ నగరాన్ని ప్రజలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని ట్రంప్ స్వయంగా హెచ్చరికలు జారీ చేయడం దీనికి ఆజ్యం పోసినట్లైంది. ఇరాన్‌లోని అణుకేంద్రాలు పెద్దగా దెబ్బతినలేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ అధిపతి రఫాలే గ్రూసీ వెల్లడించారు. శుక్రవారం చేసిన దాడులు మినహా మిగిలినవి పెద్దగా వీటిపై ప్రభావం చూపలేదని అభిప్రాయపడ్డారు. నతాంజ్‌లోని భూగర్భ అణుశుద్ధి కేంద్రంపై పెద్దగా వీటి ప్రభావం లేదని పేర్కొన్నారు. విద్యుత్తు సరఫరా అంతరాయాలు వంటివి చోటుచేసుకొని అక్కడి మొత్తం 15,000 సెంట్రిఫ్యూజ్‌లు దెబ్బతిని ఉండొచ్చన్నారు. అంతేకానీ ఇవి ధ్వంసమై ఉంటాయని తాము అనుకోవటం లేదని వెల్లడించారు. నతాంజ్, ఫార్డో అణు కేంద్రాలను భూగర్భంలో లోతుగా నిర్మించారు. వీటిని పేల్చేయాలంటే అత్యంత భారీ శ్రేణికి చెందిన జీబీయూ-57 బంకర్ బస్టర్ బాంబులు అవసరం. అవి అమెరికా వద్ద మాత్రమే ఉన్నాయి.



### ఫార్డోను ధ్వంసం చేయడం.. అమెరికాకు అత్యంత కీలకం

ఇరాన్‌లోని ఫార్డో అణుకేంద్రంలో యురేనియంను 60 శాతానికి పైగా శుద్ధి చేయగలరు. ఇది అణుబాంబులు తయారీ చేయడానికి అవసరమైన దానికి చాలా సమీపంలో ఉన్నట్లే లెక్క. 2023లో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ఈ కేంద్రంలో 83.7శాతం శుద్ధి చేసిన యురేనియంను గుర్తించింది. అణుబాంబుకు అవసరమైన 90 శాతానికి ఇది చాలా దగ్గరగా ఉంది. ఫార్డో కేంద్రాన్ని ఓ పర్వతం లోపల సొరంగాల్లో నిర్మించారు. ఇక్కడ 3,000 సెంట్రిఫ్యూజులు ఉన్నట్లు అంచనా. దీనిని సాధారణ బాంబులు ధ్వంసం చేయలేవు. ఇరాన్ నుంచి అణుబాంబు తయారీని దూరం చేయాలంటే దీనిని ధ్వంసం చేయడం అమెరికా, ఇజ్రాయెల్‌కు చాలా ముఖ్యం.

### అణుకేంద్రాలపై దాడి..?

ట్రంప్ హడావుడిగా సిట్యుయేషన్ రూమ్‌ను సిద్ధం చేయించి.. వాషింగ్టన్‌కు తిరిగి రానుండటంతో.. అమెరికా కూడా ఇరాన్ అణుకేంద్రాలను ధ్వంసం చేయడంలో ఇజ్రాయెల్‌తో చేతులు కలపనుందనే ప్రచారం జోరందుకుంది. ఇందుకోసం దాదాపు 20 అడుగుల పొడవుండే జీబీయూ-57 అనే భారీ బంకర్ బస్టర్ బాంబును వాడాల్సిందే. ఇది సుమారు 13,600 కిలోల బరువు ఉంటుంది. దీనిని కేవలం అమెరికాకు తురుపు ముక్క అయిన బి-2 స్పిరిట్ బాంబర్లు మాత్రమే ప్రయోగించగలవు. కొన్ని నెలల క్రితమే ఈ రకానికి చెందిన దాదాపు 5 యుద్ధ విమానాలను పశ్చిమాసియా సమీపంలోని డియగో గార్సియా బేస్‌కు చేర్చింది. దీనికితోడు రీఫ్యూయలింగ్ ట్యాంకర్లు, ఇతర యుద్ధ విమానాలు, ఆయుధాలను అమెరికా పశ్చిమాసియాకు తరలిస్తోంది. ఆ దేశ విమాన వాహక నౌక యూఎస్‌ఎస్ నిమిట్జ్ కూడా ఇప్పటికే ఈ దిశగా బయల్దేరింది. ఓ పోర్టు విజిట్‌ను కూడా రద్దు చేసుకొని ఇది పశ్చిమాసియాకు ప్రయాణం కట్టడం గమనార్హం. దీంతోపాటు డెస్ట్రాయర్లు ఇతర సహాయక నౌకలూ వస్తున్నాయి. బ్రిటన్ కూడా తన ఫైటర్‌జెట్లను మోహరిస్తుండటం టెన్షన్ పెంచుతోంది.

అమెరికా కూడా ఇజ్రాయెల్‌తో కలిసి యుద్ధం చేస్తుందన్న ప్రచారంపై ప్రముఖ వ్యాఖ్యాత టకర్ కార్ల్‌సన్ ట్రంప్‌ను విమర్శించారు. దీనికి అమెరికా అధ్యక్షుడు తనదైనశైలిలో స్పందిస్తూ "ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదు అన్న విషయాన్ని ఎవరైనా ఆ టకర్ కార్ల్‌సన్‌కు వివరించండి" అని వెటకారంగా చెప్పడం గమనార్హం. దీంతోపాటు సోషల్ మీడియా పోస్టులో కూడా ఇరాన్‌కు అణ్వాయుధం అందదు అని ట్రంప్ తేల్చిచెప్పారు. దీంతో ఆ దేశ అణు కేంద్రాలపై అమెరికా దాడి జరపొచ్చనే ప్రచారానికి బలం చేకూరుతోంది.

### కాల్పుల విరమణ కంటే పెద్దదే..!

మరోవైపు, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ చేసిన వ్యాఖ్యలను ట్రంప్ ఖండించారు. "నేను జీ7 సదస్సును ఎందుకు వీడుతున్నానో మేక్రాన్ తప్పుగా అర్థం చేసుకున్నారు. నేను వాషింగ్టన్ ఎందుకు వెళ్తున్నానో ఆయనకు తెలియదు. కాల్పుల విరమణ ఒప్పందం గురించి కాదు.. అంతకంటే పెద్దదే జరగబోతోంది" అని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు.

# ఇరాన్ అణుకార్యక్రమం.. 'నిజమైన ముగింపే' కావాలి

**వాషింగ్టన్:** ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య దాడులు ఉధృతమైన నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాలు కాల్పుల విరమణ ఒప్పందం దిశగా ప్రయత్నాలు చేయాలని గతంలో చెప్పిన ఆయన.. తాజాగా పూర్తి భిన్నమైన వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణను తాను కోరుకోవడం లేదన్నారు. అయితే, ఇరాన్ అణు సమస్యకు 'నిజమైన ముగింపు' ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కెనడాలో జరుగుతున్న జీ-7 శిఖరాగ్ర సమావేశం నుంచి అర్ధాంతరంగా అమెరికాకు పయనమైన ట్రంప్.. ఎయిర్ ఫోర్స్ వన్ ( అమెరికా అధ్యక్షుడి విమానం)లో విలేకరులతో మాట్లాడారు.



ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం ఐదో రోజు కొనసాగుతోంది. యుద్ధం తీవ్రతరం కావొచ్చని.. పశ్చిమాసియా నుంచి ఈ ఉద్రిక్తతలు మిగతా ప్రపంచానికి విస్తరించవచ్చనే ఊహాగానాలు జోరందుకున్నాయి. అందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వరుస ప్రకటలను, చేష్టలను, చర్యలను అన్వయించుకుంటున్నారు. అయితే.. ట్రంప్ మాత్రం ఊహకందని రీతిలో స్పందిస్తున్నారు. జీ7 సదస్సు నుంచి ఎయిర్‌ఫోర్స్ వన్‌లో బయల్దేరే ముందు తాను కాల్పుల విరమణ కోసం ప్రయత్నించడం లేదని.. అంతకు మించి ఉత్తమమైన మార్గం కోసం ప్రయత్నిస్తున్నానని మీడియా ప్రతినిధులతో అన్నారు. కాల్పుల విరమణ కాదు.. నిజమైన ముగింపు కోసం ప్రయత్నిస్తున్నాం. అది నిజమైన ముగింపుగా ఉండనుంది అని ట్రంప్ పేర్కొన్నట్లు బీబీసీ ఒక కథనం ప్రచురించింది. ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతు ప్రకటించడంపై ట్రంప్‌కు ప్రశ్న ఎదురైంది. ప్రస్తుతానికి అంతా సవ్యంగానే జరుగుతోంది. ఇరాన్ ఎట్టి పరిస్థితుల్లో అణు ఆయుధాలు కలిగి ఉండడానికి వీల్లేదు అని స్పష్టం చేశారాయన. ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతాయన్న ట్రంప్.. రాబోయే రెండు రోజుల్లో మీరే చూస్తారని, అప్పటిదాకా ఎవరూ వెనక్కి తగ్గకపోవచ్చని సీబీఎస్ జర్నలిస్టును ఉద్దేశించి వ్యాఖ్య చేశారు. ట్రంప్ వ్యాఖ్యలను బట్టి అమెరికా నుంచి దౌత్య వేత్తలను ఇరాన్‌తో చర్చలకు పంపించవచ్చని రాయిటర్స్ ఓ కథనం ఇచ్చింది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ లేదంటే పశ్చిమాసియా దౌత్యవేత్త స్టీవ్ విట్‌కాఫ్‌లలో ఎవరో ఒకరిని పంపొచ్చని ఆ కథనం ఉటంకించింది. ఇరాన్ నుంచి ప్రపంచానికి అణు ముప్పు పొంచి ఉందని చెబుతూ.. ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరిట జూన్ 13వ తేదీ నుంచి దాడులు మొదలు పెట్టింది ఇజ్రాయెల్. ప్రతిగా ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులు జరుపుతోంది. ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతలతో ఒకవైపు ఇరుదేశాల్లో ప్రాణ నష్టంతో పాటు మరోవైపు చమురు మార్కెట్ కుదేలు అవుతోంది. ఈ క్రమంలో.. జీ7 సదస్సును కుదించుకుని మరీ హడావిడిగా వాషింగ్టన్ బయల్దేరారు అధ్యక్షుడు ట్రంప్. అయితే కాల్పుల విరమణ కోసం ట్రంప్ ప్రతిపాదన చేశారంటూ ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ ప్రకటించగా.. కాసేపటికే అందులో వాస్తవం లేదని ట్రంప్ కొట్టిపారేశారు. జరగబోయేది మేక్రాన్‌కు తెలియదని.. అది కాల్పుల విరమణకు మించే ఉంటుందని ట్రంప్ సోషల్ ట్రూత్ వేదికగా ప్రకటించారు. న్యూక్లియర్ ఎలాంటి అణ్వాయుధాలను కలిగి ఉండడానికి వీల్లేదంటున్న ట్రంప్.. టెహ్రాన్‌ను తక్షణమే ఖాళీ చేయాలంటూ అక్కడి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఈలోపు.. ఆయన సిట్యుయేషన్ రూమ్‌లో జాతీయ భద్రతా మండలితో భేటీ అవుతుండడంతో 'ఏదో జరగబోతోందంటూ' చర్చ నడుస్తోంది.

# ఇజ్రాయెల్ ఐరన్ డోమ్‌కు చిల్లు.. రంగంలోకి 'మెరుపు కవచం'

**ఇంటర్నెట్‌డెస్క్:** ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియా భగ్గుమంటోంది. గతంలో హమాస్, హెజ్‌బొల్లా దాడులను సమర్థంగా అడ్డుకున్న ఇజ్రాయెల్ ఐరన్ డోమ్‌కు ఇరాన్ చిల్లు పెట్టింది. ఆ దేశం ప్రయోగించిన క్షిపణులు ఇజ్రాయెల్‌లోని కీలక ప్రాంతాలను ధ్వంసం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మరో అధునాతన రక్షణ వ్యవస్థ 'మెరుపు కవచం'ను ఇజ్రాయెల్ రంగంలోకి దించింది. అసలేంటీ మెరుపు కవచం? ఇది ఎలా పని చేస్తుంది? హమాస్, హెజ్‌బొల్లా దాడులను సమర్థంగా అడ్డుకున్న ఇజ్రాయెల్ రక్షణ వ్యవస్థకు ఇరాన్ తూట్లు పొడిచింది. గతంలో ఉగ్రవాదులు ప్రయోగించిన వందలాది రాకెట్లను గాల్లోనే పేల్చేసిన ఈ వ్యవస్థ.. తాజాగా బలహీన పడినట్లు తెలుస్తోంది. టెల్ అవీవ్‌లోని ఇజ్రాయెల్ గూఢచర్య సంస్థ మొస్సాద్ ప్రధాన కార్యాలయాన్ని, ఆ దేశ మిలటరీ ఇంటెలిజెన్స్ కాంప్లెక్స్‌ల లక్ష్యంగా ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను 'ఐరన్ డోమ్' అడ్డుకోలేకపోయింది. అందుకే బరాక్ మెగెన్ లేదా ' మెరుపు కవచం' అని పిలిచే సరికొత్త రక్షణ వ్యవస్థకు ఇజ్రాయెల్ పని చెప్పింది. మధ్యధరా సముద్రం తీరంలోని ఇజ్రాయెల్ జలాల్లో మోహరించింది.



### అసలేంటీ మెరుపు కవచం?

ఇజ్రాయెల్ ముద్దుగా 'బరాక్ మెగెన్' అని పిలుచుకునే ఈ గగనతల రక్షణ వ్యవస్థకు హీబ్రూ భాషలో లైటెనింగ్ షీల్డ్ (మెరుపు కవచం) అని అర్థం. ఇది ఆ దేశ అధునాతన నేవీ రక్షణ వ్యవస్థ. బరాక్ %వీశ% క్షిపణి రక్షణ వ్యవస్థకు సరికొత్త రూపం. డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణులు, బాలిస్టిక్ క్షిపణుల దాడుల నుంచి తమ యుద్ధ నౌకలకు రక్షణ కల్పించేందుకు ఇజ్రాయెల్ ఈ వ్యవస్థను రూపొందించింది. అత్యాధునిక సార్-6 యుద్ధ నౌకలకు రక్షణగా ఈ వ్యవస్థను ప్రస్తుతం వినియోగిస్తోంది. ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ (ఐఏఐ) సంస్థ దీనిని అభివృద్ధి చేసింది.

### ఎలా పని చేస్తుంది?

రాడార్, కమాండ్ సిస్టమ్స్ ఆదేశానుసారం ' బరాక్ మెగెన్' పని చేస్తుంది. శత్రు క్షిపణులను దూరం నుంచే గమనించి మెరుపు వేగంతో దాడి చేస్తుంది. ఒకేసారి వివిధ రకాల క్షిపణులను ప్రయోగించగలిగే స్మార్ట్ వర్టికల్ లాంచర్ సెట్ దీనికి అమరుస్తారు. స్వల్ప శ్రేణి, మధ్య శ్రేణి, సుదూర లక్ష్యాలను కూడా బరాక్ మెగెన్ ఛేదించగలదు. నౌక ఉపరితలం నుంచి ప్రయోగించేందుకు వీలుగా దీనిని అభివృద్ధి చేశారు. అంతేకాకుండా శత్రు క్షిపణులు ఏ కోణంలో వచ్చినా వాటిని ఛేదించే సత్తా 'బరాక్ మెగెన్'కు ఉంది. 360 డిగ్రీల కోణంలో.. ఒకేసారి పలు లక్ష్యాలను ఛేదించవచ్చు. అంతేకాకుండా ఒకే లాంఛర్ నుంచి అన్ని రకాల క్షిపణులను ప్రయోగించే వెసులుబాటు ఉంది.

### 2022లో తొలి ప్రయోగం

ఇజ్రాయెల్ అభివృద్ధి చేసిన ఈ రక్షణ వ్యవస్థను తొలిసారిగా నవంబర్ 2022లో పరీక్షించారు. సార్-6 యుద్ధనౌక నుంచి ఐఎన్‌ఎస్ మెగెన్‌ను పరీక్షించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత దీనికి సంబంధించిన వీడియోను కూడా ఇజ్రాయెల్ విడుదల చేసింది. ఐఎన్‌ఎస్ మెగెన్ లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించినట్లు పేర్కొంది.

### భారత్ సహకారంతో బరాక్-8

ఇజ్రాయెల్ బరాక్ మెగెన్‌తో పాటు బరాక్-8 అనే మరో క్షిపణి రక్షణ వ్యవస్థను కూడా అభివృద్ధి చేసింది. దీని కోసం భారత్‌తో కలిసి పని చేసింది. భూమిపై నుంచి గాల్లోకి ప్రయోగించేందుకు వీలుగా బరాక్-8 రక్షణ వ్యవస్థను ఇజ్రాయెల్, భారత్‌కు చెందిన డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో) సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. ఈ రక్షణ వ్యవస్థను ఎయిర్ క్రాఫ్ట్, డ్రోన్లు, యాంటీ షిప్ మిసైల్స్, బాలిస్టిక్ క్షిపణులను అత్యంత కచ్చితత్వంతో అడ్డుకునేలా రూపొందించారు. ఇది 20 కి.మీ ఎత్తులో వస్తున్న 100కి.మీ దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. బరాక్ మెగెన్ లాగానే ఈ రక్షణ వ్యవస్థను కూడా నౌకాదళం కోసం ఇజ్రాయెల్ వినియోగిస్తోంది. యుద్ధ నౌకపై నుంచే కాకుండా నేలపై నుంచీ దీనిని వినియోగించుకోవచ్చు.

## అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే మార్గాలు.. 'నో ఫ్లైయింగ్ జోన్'గా..!



**శ్రీనగర్:** మంచు లింగాన్ని దర్శించుకోవడానికి ఏటా వేల మంది యాత్రికులు అమర్‌నాథ్ యాత్రకు వెళ్తారు. ఈ ఏడాది కూడా మరికొద్ది రోజుల్లో ఈ వార్షిక యాత్ర ప్రారంభం కానుంది. అయితే, ఇటీవల పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన నేపథ్యంలో జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఈ యాత్రకు భద్రతను కట్టుదిట్టం చేసింది. ఇందులో భాగంగానే.. అమర్‌నాథ్ యాత్ర వెళ్లే అన్ని మార్గాలను 'నో ఫ్లైయింగ్ జోన్ 'గా ప్రకటించింది. ఈ మేరకు జమ్మూకశ్మీర్ హెూం శాఖ మంగళవారం దీనిపై ఉత్తర్వులు జారీ చేసింది. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. సాధారణంగా అమర్‌నాథ్ యాత్రకు పహల్గాం మార్గంతో పాటు బాల్తాల్ మీదుగా యాత్రికులు వెళ్తుంటారు. ఈ రెండు మార్గాలను 'నో ఫ్లైయింగ్ జోన్'గా ప్రకటించారు. ఈ మార్గాల్లో జులై 1 నుంచి ఆగస్టు 10 వరకు మానవ రహిత వైమానిక వాహన వ్యవస్థలు, డ్రోన్లు, బెలూన్లు వంటివి ఎగరవేయడంపై నిషేధం విధించారు. అయితే, అత్యవసర వైద్య తరలింపు, విపత్తు నిర్వహణ, భద్రతా దళాల నిఘా వంటి సందర్భాలలో ఈ ఆంక్షలు వర్తించబోవని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీటికి సంబంధించిన పూర్తి ఎస్‌వోపీని త్వరలోనే జారీ చేస్తామని అధికారులు వెల్లడించారు. జులై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కానున్న సందర్భంగా సజావుగా, శాంతియుతంగా సాగడానికి ఈ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. అంతేగాక, యాత్రికులకు అదనపు రవాణా సదుపాయాలను కూడా కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

## నా రాజీనామా కోరే నైతిక హక్కు మీకు లేదు..



బీజేపీ తీరుపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ నెల 4న చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటకు బాధ్యత వహిస్తూ కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ హెూంమంత్రి పరమేశ్వర రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో ఫ్రీడమ్ పార్కులో బీజేపీ ఆందోళనకు దిగడంపై సిద్ధరామయ్య స్పందించారు. తనను రాజీనామా చేయమని డిమాండ్ చేసే నైతిక హక్కు బీజేపీకి లేదని సిద్ధరామయ్య మండిపడ్డారు. మహాకుంభమేళా తొక్కిసలాటలో 30 మంది మరణించారని, అందుకు బాధ్యత వహిస్తూ అక్కడి సీఎం రాజీనామా చేశారా..? అని ఆయన ప్రశ్నించారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో 241 మంది ప్రాణాలు కోల్పోయారని అందుకు బాధ్యత వహిస్తూ ఎవరు రాజీనామా చేశారని నిలదీశారు. అంతకుముందు నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కూలి 140 మంది మరణించారని, అందుకు బాధ్యత తీసుకుని ఎవరూ రాజీనామా చేయలేదు ఎందుకని సిద్ధరామయ్య ప్రశ్నించారు. అయినా నన్ను నేను రక్షించుకోవడానికి ఈ ఉదాహరణలు చెప్పడంలేదని, రాష్ట్రంలో ఏది జరిగినా ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం కరెక్టు కాదని అన్నారు.

## ఇరాన్ బ్యాంకింగ్ వ్యవస్థపైనా ఇజ్రాయెల్ దెబ్బ!

ఇంటర్నెట్‌డెస్క్: ఇరాన్ అణు స్థావరాలపై క్షిపణుల వర్షం కురిపిస్తున్న ఇజ్రాయెల్ ఆ దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థను కూడా దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే అక్కడి బ్యాంకులపై సైబర్ దాడులకు పాల్పడుతోంది. దీంతో వినియోగదారుల సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఇరాన్‌లో అతిపెద్ద బ్యాంక్ సెఫా బ్యాంక్‌పై ఇజ్రాయెల్ హ్యాకర్లు సైబర్ దాడికి పాల్పడినట్లు అక్కడి మీడియా వెబ్‌సైట్లలో కథనాలు వెలువడుతున్నాయి. ఆ బ్యాంక్ కస్టమర్లు ఏటీఎంల నుంచి నగదు తీసుకునేందుకు వీలుపడటం లేదు. ఇరాన్‌లోని పలు గ్యాస్ స్టేషన్లకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు సెఫా బ్యాంక్ ద్వారానే జరుగుతుంటాయి. దీనిపై సైబర్ దాడికి పాల్పడితే.. దాని ప్రభావం గ్యాస్ స్టేషన్ల నిర్వహణపైనా పడుతుందని అక్కడి అధికారులు చెబుతున్నారు. అప్రమత్తమైన సాంకేతిక నిపుణులు ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు అక్కడి మీడియా పేర్కొంది. మరోవైపు తాజా పరిస్థితులపై ఇరాన్ సెంట్రల్ బ్యాంక్ అధికార ప్రతినిధి స్పందించారు. బ్యాంకింగ్ సేవలకు ఎలాంటి ఇబ్బందులు లేవని, సజావుగా సాగుతున్నట్లు చెప్పారు. వినియోగదారులకు సకాలంలో సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

మరోసారి దాడులకు పాల్పడిన ఇజ్రాయెల్

ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేస్తున్న వైమానిక దాడులు ఐదో రోజు కొనసాగుతున్నాయి. అణు స్థావరాలు, కీలక ప్రాంతాలే లక్ష్యంగా టెల్‌అవీవ్ మరోసారి విరుచుకుపడింది. పశ్చిమ ఇరాన్ ప్రాంతంలో ఫైటర్ జెట్లతో బాంబుల మోత మోగించింది. ఈ మేరకు ఇజ్రాయెల్ మిలటరీ వెల్లడించింది.

## భాషల ఆధారంగా దేశాన్ని విభజించలేం



**పుదుచ్చేరి:** భారత్ ఆకాంక్షలతో కూడుకున్న దేశమని, భాషల ఆధారంగా విభజన జరగడం సరికాదు అని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ తెలిపారు. దేశ భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని, భాషా వివాదం నుంచి బయటపడాలని ఆయన ప్రజల్ని కోరారు. జాతీయ విద్యా విధానం 2020ని కచ్చితంగా అమలు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఆ విధానం విద్యా వ్యవస్థలో గేమ్‌ఛేంజర్‌గా మారుతుందన్నారు. పాండిచ్చేరి వర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కొందరు భాషలను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. గత దశాబ్దంలో అద్భుతమైన ప్రగతి జరిగిందని, దీని వల్ల భారత్ ఆకాంక్షల దేశంగా మారిందని ఆయన అన్నారు. భాషల ఆధారంగా ఎలా విభజిస్తారని ఆయన ప్రశ్నించారు. భాషల అంశంలో ఏ దేశం కూడా భారత్ అంత సంపన్నంగా లేవన్నారు. సంస్కృత భాషకు విశ్వవ్యాప్తంగా ప్రాముఖ్యత ఉందని, తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, ఒడియా, మరాఠీ, పాలీ, ప్రాకృతి, బెంగాలీ, అస్సామీతో పాటు 11 క్లాసికల్ బాషలు ఉన్నట్లు చెప్పారు. పార్లమెంట్‌లో 22 భాషల్లో చర్చలు చేపట్టేందుకు సభ్యులకు అవకాశం ఉందన్నారు. మన భాషలు సమగ్రతకు నిదర్శనమని, ఐకమత్యం కోసం సనాతనం అదే బోధిస్తుందని ధన్‌ఖర్ తెలిపారు. ఆత్మ పరిశోధన చేసుకోవాలని, దానికి తగినట్లు వృద్ధి కావాలన్నారు. మన లక్ష్యాలను తెలుసుకుని, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, భాషా వివాదం నుంచి బయటపడాలని అన్నారు. ఎన్‌ఈపీ పాలసీని అమలు చేయాలని రాష్ట్రాలను కోరారు. మన అబ్బాయిలు, అమ్మాయిలు ఆ లబ్ధిని పొందాలన్నారు. రాజకీయ నాయకులు ఎన్‌ఈపీ పాలసీకి భంగం కలిగించవద్దు అన్నారు.

# ఇది హేయమైన చర్య.. కేటీఆర్ సిగ్గుతో తలదించుకో



**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం టీపీసీచీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిపడ్డారు. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఆనాటి సీఎం, కేటీఆర్లు సిగ్గుతో తలవంచుకోవాలని వ్యాఖ్యలు చేశారు. ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా ఉండలనే చెడు ఆలోచనతో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టబట్టి తమ ఫోన్‌లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల సానుభూతిపరుల పేరుతో తమ ఫోన్లు టాప్ జరిగాయన్నారు. ఈనాడు కేటీఆర్ తాము నీతివంతులం, నిజాయితీపరులమలని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని అన్నారు. తమ ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూశారని ఆరోపించారు. నిజాయితీ గల సిట్ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరే ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే ఈ కేసులో నిందితులకు శిక్ష పడాల్సిందే అని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. విచారణను సజావుగా జరిపి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారికి శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వానికి వినతి చేశారు. దేశ చరిత్రలో ఇంత మంది ఫోన్లు ట్యాప్ చేయడం ఇదే ప్రథమమన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించి నిందితులను శిక్షించాలని కోరారు. ఆనాటి నేతలు వారి అవసరాల కోసం రాజకీయ నాయకులు, జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్ డిస్క్‌లను ప్రభాకర్ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్ రావు, అప్పటి చీఫ్ సెక్రటరీ కలిసి హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# వెలుగులోకి సంచలన విషయాలు





**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం వెయ్యి మంది నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఈ విచారణలో గుర్తించారు. తెలంగాణలో 650 మంది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు కనుగోన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నేతలపై ప్రధానంగా ఫోకస్ చేసి.. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. అక్రమంలో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఫోన్లను సైతం ట్యాప్ చేసినట్లు సిట్ విచారణలో వెలుగులోకి వచ్చింది. ఆమె ఎవరెవరితో మాట్లాడుతున్నారు. అందుకు సంబంధించిన ప్రతి అంశం నాటి ఏపీ సీఎం, ఆమె సోదరుడు వైఎస్ జగన్‌కు చేరవేసినట్లు సమాచారం.

మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాల్లో బాధితుల నుంచి సిట్ అధికారులు స్టేట్‌మెంట్ రికార్డు చేస్తున్నారు. అందులోభాగంగా టీపీపీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ రోజు ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ విచారణ అధికారుల ముందు హాజరయ్యారు. ఈ ట్యాపింగ్ వల్ల తాము ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నామో సిట్ అధికారులకు ఆయన వివరించారు.

ముచ్చటగా మూడోసారి అధికారాన్ని అందుకోవాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నించింది. ఆ క్రమంలో రాష్ట్రంలోని విపక్ష నేతలతోపాటు స్వపక్షంలోనే వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న నేతలు.. అలాగే పక్క రాష్ట్రంలో పలువురి నేతల దృష్టి సారించింది. అందులోభాగంగా వారి ఫోన్లను ట్యాప్ చేసింది. అయితే 2018 ఏడాది చివర్లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. బీఆర్ఎస్ ప్రతిపక్షానికి పరిమితమైంది. అయితే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అనూహ్యంగా తెర మీదకు వచ్చింది. దీంతో ఈ వ్యవహారాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌కు అప్పగించింది. మరోవైపు ఈ వ్యవహారం వెలుగులోకి రాగానే ఈ ఫోన్ ట్యాపింగ్‌లో కీలకంగా వ్యవహరించిన మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు యూఎస్ వెళ్లిపోయారు. దీంతో ఆ అంశంలో మిగిలిన అధికారుల ప్రమేయాన్ని సిట్ అధికారులు అరెస్ట్ చేసి విచారించారు. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఈ విధంగా వ్యవహరించామని సిట్ అధికారుల ఎదుట వారు స్పష్టం చేశారు.

దీంతో యూఎస్‌లోని ప్రభాకర్ రావును భారత్‌కు రప్పించే ప్రయత్నం చేశారు. దాంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలతో ఆయన హైదరాబాద్ తిరిగి వచ్చి.. సిట్ అధికారుల ముందు విచారణకు హాజరయ్యారు. ఈ సిట్ అధికారుల విచారణలో తొలుత ఆయన ప్రశ్నలను దాట వేసినట్లు సమాచారం. అనంతరం వరుసగా జరిగిన విచారణలో ఆయన నుంచి సిట్ అధికారులు కీలక విషయాలను రాబట్టినట్లు తెలుస్తోంది.

ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి కొత్త వాస్తవాలు

హైదరాబాద్

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సాధారణ ఎన్నికల సమయంలో నవంబర్ 15న పెద్ద ఎత్తున ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్ రావు టీం ట్యాప్ చేసింది. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత అండ్ టీమ్ పెద్ద ఎత్తున ట్యాపింగ్‌కు పాల్పడినట్లు బయటపడింది. ఒకే రోజు 600 ఫోన్‌లను ప్రభాకర్ రావు ట్యాప్ చేశారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది.

సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు గుర్తించారు. అప్పటి బీఆర్ఎస్ అధికారపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారు. ట్యాపింగ్ కోసం ప్రభాకర్ రావు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. శ్రవణ్ రావు ద్వారా సమాచారం తెప్పించుకొని ప్రణీతరావుకు ప్రభాకర్ రావు ఇచ్చేవారని తేలింది.

ట్యాపింగ్ ద్వారా వచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు భుజంగరావుకు ప్రణీత్ ఇచ్చారని... భుజంగరావు నేరుగా బీఆర్ఎస్ నేతలకు ఫోన్ చేసి స్థితిగతులను ఎప్పటికప్పుడు వివరించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు భుజంగరావు. ప్రతిపక్ష పార్టీలకు ఆర్థిక సాయం చేస్తున్న వారిపై నిఘా పెట్టి పోలీసులతో దాడులు చేయించారు. వ్యాపారవేత్తలపై దాడుల కోసం టాస్క్ ఫోర్స్ ఓఎస్‌డీ రాధా కిషన్ రావును ప్రభాకర్ రావు ఉపయోగించుకున్నట్లు సమాచారం. డబ్బులు ఎవరైనా తీసుకువెళ్తుంటే వెంటనే ట్యాప్ చేసి మరీ అధికారులు పట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

# నార్త్ రింగరోడ్డుకు మహర్ధశ

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంగతి తెలిసిందే. ఉత్తర, దక్షిణ రెండు భాగాలుగా ప్రస్తుతం ఉన్న ఔటర్ రింగు రోడ్డు నుంచి సుమారు 40 కి.మీ దూరంతో ఈ ప్రాజెక్టుని నిర్మిస్తున్నారు. అయితే ఉత్తర భాగం పనుల టెండర్లపై ప్రస్తుతం ఉత్కంఠ కొనసాగుతోంది. బిడ్లు సమర్పించడానికి జూన్ 18 వరకు మాత్రమే గడువు ఉండగా.. 19న టెండర్లను తెరవాల్సి ఉంటుంది. గతేడాది డిసెంబరు 27న భారత జాతీయ రహదారుల అధికార సంస్థ ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనుల కోసం ఐదు ప్యాకేజీలుగా టెండర్లను ఆహ్వానించింది. కానీ ఆరు నెలలుగా ప్రతి నెలా టెండర్ల గడువును పొడిగిస్తూ వస్తోందిఇక ఉత్తర భాగాన్ని ముందుగా నాలుగు వరుసల రహదారిగా నిర్మించాలనుకున్నా.. ఆరు వరుసల రహదారిగా విస్తరించే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. అయితే ఆరు వరుసల విస్తరణకు కేంద్ర మంత్రివర్గం నుండి ఇంకా ఆమోదం లభించలేదు. ఆరు వరుసల రహదారికి మార్చాల్సి వస్తే.. ఎన్‌హెచ్‌ఏఐ మళ్లీ టెండర్లను పిలవాల్సి ఉంటుంది. ఇందుకోసం ఇప్పటికే ట్రాఫిక్ సర్వేతో పాటు మరోసారి డీపీఆర్‌పై అధ్యయనం చేసింది. రెండు రోజుల్లో బిడ్ల దాఖలు గడువు ముగియనుండటంతో ఎన్‌హెచ్‌ఏఐ గడువును మళ్లీ పొడిగిస్తుందా? లేక కొత్త ప్యాకేజీలతో ఆరు వరుసల రహదారికి టెండర్లను పిలుస్తుందా? అనే సందిగ్ధత కొనసాగుతోంది.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులను వేగవంతం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ఇవాళ మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించనున్నారు. ఇందులో ఆర్ఆర్ఆర్ పనులపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఉత్తర భాగంతో పాటు దక్షిణ భాగం పనులను కూడా చేపట్టాలని కేంద్రాన్ని తరచుగా కోరుతోంది. ఒకవేళ కేంద్రం ఆమోదించకపోతే రాష్ట్ర ప్రభుత్వమే ఈ పనులను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు సమాచారం.హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టు విషయానికొస్తే.. మె?త్తం పొడవు సుమారు 340 కిలోమీటర్లు. ఉత్తర భాగం సుమారు 161 కిలోమీటర్లు (సంగారెడ్డి - నర్సాపూర్ - తూప్రాన్ - గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ - యాదాద్రి - భువనగిరి - చౌటుప్పల్) వరకు దక్షిణ భాగం పనులు సుమారు 182 కిలోమీటర్లు (చౌటుప్పల్ - శివన్నగూడెం - కందుకూరు - ఆమన్‌గల్ - చేవెళ్ల - శంకర్‌పల్లి - సంగారెడ్డి) వరకు నిర్మించనున్నారు. మొత్తం ప్రాజెక్టుకు సుమారు రూ.17 వేల కోట్ల నుంచి రూ.21 వేల కోట్లు. 2026 నాటికి ఉత్తర భాగం, 2027–2028 నాటికి దక్షిణ భాగం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్ నగరం చుట్టూ కనెక్టివిటీ మెరుగుపడి, ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. అంతేకాకుండా హైదరాబాద్ చుట్టూ స్థిరాస్థి రంగం పుంజుకుంటుంది.

## మా ప్రభుత్వంపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం

-మొదటిపేజీ తరువాయి

చేసే ప్రజా ప్రతినిధులు ఉండటం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంట్ ఉండదని బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు మల్లు భట్టి విక్రమార్క. 2023 మార్చిలో 15 వేల మెగావాట్ల డిమాండ్ ఉంటే.. 2025 మార్చిలో 17 వేల మెగా వాట్ల డిమాండ్‌లను సైతం పెంచి విద్యుత్‌కి అంతరాయం లేకుండా అందజేస్తున్నామని మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా విద్యుత్ శాఖల్లో పనిచేస్తున్న సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. రూ. 21 వేల కోట్లు రైతు రుణమాఫీని మూడు నెలల్లో జమ చేశామని తెలిపారు. రైతులకు రూ. 13600 కోట్లు రైతు భరోసా అందించామని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు తమ ప్రభుత్వం రైతులకు అందిస్తోందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## బనకచర్ల వ్యవహారం.. నేడు ఎంపీలతో సమావేశం

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని, రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు చెప్పారు. కాంగ్రెస్‌తోపాటు భాజపా, భారాస, మజ్లిస్ పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు లేఖలు రాయడంతోపాటు స్వయంగా ఫోన్ చేసిన ఆహ్వానించామని తెలిపారు. "ట్రైబ్యునల్, చట్టాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు తెలిపాం. సీఎం రేవంత్‌రెడ్డి, నేను లేఖలు రాశాం. జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిశాం. ఏపీ ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటి హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం కేంద్ర జల సంఘం వద్ద ఉన్న గోదావరి–బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని కోరాం. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని తదుపరి కార్యాచరణ తీసుకోవడానికి గురువారం ఎంపీలతో సమావేశమై అందరి అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించాం"అని ఉత్తమ్ తెలిపారు.

## త్వరలో రూ.1,800కోట్లతో ఉపాధి హామీ పనులు

-మొదటిపేజీ తరువాయి

అధికారులు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, డైరెక్టర్ సృజన పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఎనిమిదేళ్ల నుంచి నరకం



**హైదరాబాద్ :** నగరంలో ట్రాఫిక్ తగ్గించే చర్యల్లో భాగంగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టారు. 8 ఏండ్లుగా ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు సాగడంతో అంబర్ పేట ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎట్ట కేలకు ఇటీవలే ఫ్లై ఓవర్ అందుబాటులోకి వచ్చినా? పక్కా ప్రణాళిక కుండా ఏర్పాటు చేసిన ఫ్లై ఓవర్ నిర్మాణంతో స్థానిక ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తున్నారు.కనీసం సర్వీసు రోడ్లు వేయకుండానే ఫ్లై ఓవర్‌ను కేంద్ర, రాష్ట్ర మంత్రులు అధికారికంగా ప్రారంభించి చేతులు దులుపేసుకున్నారు. ప్రధానంగా అంబర్ పేట చే నంబరు చౌరస్తా నుంచి గోల్నాక వెళ్లే సర్వీసు రోడ్డు అందుబాటులోకి రాకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.అంబర్ పేట ఫ్లై ఓవర్ నిర్మాణానికి మొత్తం రూ.415 కోట్ల ఖర్చు కాగా, అందులో భూ నిర్వాసితుల కోసం జీహెచ్ఎంసీ నిధులు రూ.192 కోట్ల వాటాగా ఉంటే.. దాదాపు రూ.323 కోట్ల నిధులు నేషనల్ హైవే అథారిటీ వెచ్చించింది. 8 ఏండ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న అంబర్ పేట వాసులకు ఇటీవల ఫ్లై ఓవర్ అందుబాటులోకి వచ్చినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఇదిలా ఉంటే అంబర్ పేట చే నంబరు చౌరస్తా నుంచి గోల్నాక చౌరస్తా వరకు ప్రతి నిత్యం వేలాదిగా వాహన దారులు ప్రయాణిస్తుంటారు.ఫ్లై ఓవర్ నిర్మాణంలో భాగంగా ఈ సర్వీసు రోడ్డు కొన్నేండ్లుగా మూసి వేశారు. దీంతో చే నంబరు చౌరస్తా నుంచి జిందా తిలస్మాత్ మీదుగా గోల్నాక చౌరస్తా వరకు దాదాపు కిలో మీటరు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. దీంతో స్థానికులతో పాటు సర్వీసు రోడ్డు వైపు మీదుగా ఉన్న షాపుల్లో వ్యాపారాలు లేక వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలకు నిలయం

**హైదరాబాద్ :** అసాంఘిక కార్యకలాపాలకు ప్రభుత్వ పాఠశాలలు నిలయాలుగా మారుతున్నాయి. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శిర్లాయిల్స్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, లెనిన్ నగర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో గంజాయి రాయుళ్లు స్వైర విహారం చేస్తున్నారని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రగ్స్, గంజాయి సేవించిన మత్తులో ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. పాఠశాలలో ఉన్న లైట్లు, ఫ్యాన్లు, స్విచ్ బోర్డులు ధ్వంసం చేస్తున్నట్లు ఉపాధ్యాయుల పేర్కొంటున్నారు. ఇలా ఎందుకు చేస్తున్నారని అడిగేందుకు ప్రయత్నం చేస్తున్న తమపై గంజాయి రాయుళ్లు ఎదురుదాడికి పాల్పడుతున్నారని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీసీ కెమెరాలను ధ్వంసం చేయడం, వాటర్ పైప్ లైన్లు, నల్లాలను సైతం ఎత్తుకుపోయినట్లు టీచర్లు పేర్కొంటున్నారు.జిల్లాలగూడ చల్లా లింగారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు లక్షల వరకు నష్టం జరిగినట్లు మండల విద్యాధికారి కృష్ణయ్య పేర్కొన్నారు. గంజాయి రాయుళ్లు చేస్తున్న అరాచకాలపై మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా టీచర్లకు, విద్యార్థినులకు రక్షణ లేకుండా పోతుందని వాపోయారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శిర్లాహిల్స్ లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో సైతం సైతం ఇలాంటి ఘటనలు పునరావృత్తం అవుతున్నట్లు టీచర్లు పేర్కొంటున్నారు. గంజాయి సేవిస్తున్న వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలకు రక్షణ లేకపోతే ఇక సుదూర ప్రాంతాలలో ఉన్న పాఠశాలల పరిస్థితి చెప్పనవసరం లేదు. ఉపాధ్యాయులు ఫిర్యాదులు చేస్తున్న పోలీసులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. గంజాయి రాయుళ్లు ప్రభుత్వ పాఠశాలలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటే పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించడం పట్ల విమర్శలు వెలువెత్తుతున్నాయి.ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి నిరోధించడానికి కఠిన చర్యలు తీసుకోవాలని పదేపదే చెప్తున్నప్పటికీ ఎక్కడ కూడా సత్ఫలితాలు వచ్చిన సందర్భాలు కనిపిస్తలేవు. ప్రభుత్వ పాఠశాలలే కాకుండ, చెరువుల సమీపంలోనూ గంజాయి రాయుళ్లు తిష్ట వేస్తున్నారని కాలనీవాసుల నుంచి సైతం పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నారు. ఎవరు ఎన్ని ఫిర్యాదులు చేసినా గంజాయి రాయుళ్లను నియంత్రించడంలో పోలీసులు విఫలం చెందుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదులకు స్పందించి గంజాయి రాయుళ్లపై చర్యలు తీసుకోవాల్సిన

## సంపాదకీయం

# విమానయానం గాలిలో దీపం

ఈ ఏడాది కేదార్‌నాథ్ యాత్ర సీజన్‌లో వరసగా చోటు చేసుకొంటున్న హెలికాప్టర్ ప్రమాదాలు ప్రయాణికుల భద్రతపై తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. ఆదివారం కేదార్‌నాథ్‌నుంచి గౌరీకుండ్‌కు వస్తున్న హెలికాప్టర్ గుప్తకాశి వద్ద కూలిపోవడంతో పైలట్, రెండేళ్ల చిన్నారి సహా హెలికాప్టర్‌లోని మొత్తం ఏడుగురూ చనిపోయారు. చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైన నెలన్నర రోజుల్లోనే ఇది అయిదో హెలికాప్టర్ ప్రమాదం కావడం గమనార్హం. ఇంతకు ముందు కూడా గత మే 8న ఉత్తర కాశీలో గంగోత్రికి యాత్రికులను తీసుకు వెళ్తున్న హెలికాప్టర్ లోయలో పడిపోవడంతో ఆరుగురు ప్రయాణికులు చనిపోగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. మరో మూడు హెలికాప్టర్ ప్రమాదాలు సంభవించినప్పటికీ అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగలేదు. అయితే నెలన్నర వ్యవధిలోనే ఇన్ని హెలికాప్టర్ ప్రమాదాలు ఎందుకు జరిగాయి? దీనికి కారణాలేమిటి? అన్న ప్రశ్నలు ప్రతిఒక్కరిలో తలెత్తుతున్నాయి. ఆదివారం జరిగిన ప్రమాదానికి వాతావరణం హటాత్తుగా ప్రతికూలంగా మారడమే కారణమని తెలుస్తోంది. పైలట్ దట్టమైన పొగమంచు మధ్యలోకి వెళ్లి ఉండవచ్చని, ఎదురుగా ఏముందో కూడా కనిపించని స్థితిలో హెలికాప్టర్ కొండను ఢీకొని కూలిపోయి ఉంటుందని నిపుణులు అంటున్నారు. అయితే ప్రమాదం జరిగిన తీరు గమనిస్తే నిర్వాహకుల నిర్లక్ష్యం కూడా కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఈ ప్రమాదం తెల్లవారు జామున 5.17 గంటల సమయంలో జరిగింది. వాస్తవానికి కేదార్‌నాథ్‌లో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఉదయం 6 గంటలతర్వాతినుంచి సాయంత్రం వరకు మాత్రమే హెలికాప్టర్ సేవలకు అనుమతి ఉంది. దీనికి భిన్నంగా ఆర్యన్ ఏవియేషన్ లిమిటెడ్‌కు చెందిన హెలికాప్టర్ తెల్లవారుజామునే బయలుదేరడాన్ని గమనిస్తే నిర్వాహకుల నిర్లక్ష్యం ఎంత ఉందో అర్థం అవుతుంది. కేదార్‌నాథ్ ఆలయం హిమాలయ పర్వతాల మధ్య ఉంది. ఇక్కడ వాతావరణం క్షణాల్లో మారిపోతూ ఉంటుంది. పైగా అంతా నిటారయిన కొండలు, లోయలతో కూడిన దట్టమైన అటవీ ప్రాంతం. అలాంటప్పుడు భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఉత్తరాఖండ్ ప్రభుత్వం హెలికాప్టర్ సేవలకు అనుమతించింది కానీ భద్రత విషయాలను పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించదు. కంట్రోల్ టవర్స్ కానీ, వాతావరణానికి సంబంధించి ముందస్తు సమాచారాన్ని అందించే ఏర్పాట్లు కానీ లేకపోవడంతో హెలికాప్టర్ ఆపరేటర్లు తమ ఇష్టానుసారం హెలికాప్టర్ సర్వీసులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆదాయానికి ప్రాధాన్యత ఇవ్వడంతో ప్రయాణికుల భద్రతను పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. హెలికాప్టర్ ప్రమాదం తర్వాత ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి చేసిన ప్రకటన సైతం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. అత్యవసర సమావేశం నిర్వహించాక రెండు రోజులు పాటు కేదార్‌నాథ్‌కు హెలికాప్టర్ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో హెలికాప్టర్ సేవలకోసం కఠినమైన నిబంధనావళిని (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్)ను రూపొందించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అంతేకాకుండా డిజిసిఏ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కూడా ఏవియేషన్ కంపెనీలను ఆదేశించారు. హెలికాప్టర్ సర్వీసులను క్రమబద్ధీకరించడంతో పాటుగా ఒక కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు సిఎం ప్రకటించారు. ఇదంతా బాగానే ఉంది కానీ చార్‌ధామ్ యాత్రకోసం చాలా ఏళ్ల క్రితమే హెలికాప్టర్ సర్వీసులను ప్రారంభించిన రాష్ట్రప్రభుత్వం ఇంతకాలంగా ఈ అంశాలపై ఎందుకు దృష్టిపెట్టలేదనే ప్రశ్న ఎవరికైనా వస్తుంది. 2010లో హెలికాప్టర్ సర్వీసులు ప్రారంభమయ్యాయి కానీ ఇప్పటివరకు భద్రత విషయాన్ని పెద్దగా ఎవరూ పట్టించుకున్నట్లు కనిపించదు. వాస్తవానికి కేదార్‌నాథ్ యాత్ర అత్యంత శ్రమతో కూడుకున్నది. గతంలో దుర్గమమైన పర్వత మార్గంలో కాలినడకన, వృద్ధులు, పిల్లలు లాంటి వారయితే గుర్రాల మీద ఆలయానికి చేరుకునే వారు. అయితే హెలికాప్టర్ సర్వీసును ప్రవేశపెట్టిన తర్వాత రోజు రోజుకు దానికి ఆదరణ పెరుగుతూ వచ్చింది. ప్రభుత్వ ఏజన్సీ ఐఆర్‌సిటిసితో పాటుగా పలు ప్రైవేటు ఏవియేషన్ కంపెనీలు హెలికాప్టర్ బుకింగ్‌తో పాటు సర్వీసులను కొనసాగిస్తున్నాయి. యాత్రికులు సైతం ఈ సర్వీసులకే ఎక్కువ మొగ్గు చూపుతుండడంతో ఏవియేషన్ కంపెనీల మధ్య అనారోగ్యకరమైన పోటీ నెలకొన్నట్లు తెలుస్తోంది. ఫలితంగా ఏటా ప్రమాదాల సంఖ్య పెరిగిపోతోంది. ముఖ్యంగా ఈ ఏడాది కేవలం 40 రోజుల్లోనే అయిదు ప్రమాదాలు సంభవించడం ఆందోళన కలిగిస్తోంది. అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో దాదాపు 280 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన ఇంకా కళ్ల ముందు మెదులుతున్న నేపథ్యంలో ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదాలు మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. దట్టమైన మంచు కారణంగా చార్‌ధామ్ యాత్రలో భాగమైన నాలుగు ఆలయాలను ఏడాదిలో ఆరు నెలల పాటు మూసి ఉంచుతారనే విషయం అందరికీ తెలిసిందే. ఉత్తరాఖండ్ రాష్ట్రానికి పర్యాటకం ప్రధాన ఆదాయ వనరు కావడంతో ఈ యాత్ర కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తూ ఉంటుంది. దీంతో భక్తుల సంఖ్య కూడా ఇటీవలి కాలంలో బాగా పెరిగింది. అదే ఇప్పుడు సమస్యలకు కారణమవుతోంది. ఆదాయంపై దృష్టిపెట్టిన ప్రభుత్వం అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపైన కూడా శ్రద్ధ చూపించాల్సి ఉంటుంది. వరస ప్రమాదాల తర్వాతనైనా రాష్ట్రప్రభుత్వం ఈ దిశగా దృష్టి సారించడం మంచి పరిణామమే. హెలికాప్టర్ సేవలపై నిఘాతో పాటుగా వాటి క్రమబద్ధీకరణ, వాతావరణంపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేయడంలాంటి చర్యలు తీసుకోవడం వల్ల ప్రమాదాలను చాలావరకు నివారించవచ్చు. ఎంతో శ్రమకు ఓర్చి చార్‌ధామ్ యాత్రకు వచ్చే భక్తులు క్షేమంగా, యాత్ర ముగించుకుని స్వస్థలాలకు చేరుకునేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.

# తెలుగు భాషకు ‘వేదం’ ఎనలేని సేవ



పందొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్ధమున భారత దేశమంతటా అన్ని భాషలలో నూతన వికాసానికి తెర లేచింది. పాశ్చాత్య నాగరికత, అంగ్ల విద్య ప్రభావాలు ప్రజల వేష భాషలపై అనూహ్య ప్రభావాలు చూపా యి. ఇందుకు తెలుగు భాష, ప్రజలకు మినహాయింపు ఏమీ లేకుండే. ఆ సంధి కాలంలో వేంకటరాయ శాస్త్రి ఆగమనము ఆంధ్ర వ్మాయమున క్రొత్త యుగానికి సూచిక అయింది.వేదం వెంకట రాయ శాస్త్రి అంటే ఒక ప్రాచీన పండితుడిని తప్ప, అయన గొప్పతనం గురించి, ఆయన తెలుగు భాషకు చేసిన అమూల్య, అపూర్వ సేవల గురించి, అయన చూపిన నూతన మార్గాల గురించి నేటి తరంలో చాలా మందికి తెలియదు. కనీసం శాస్త్రి ఏమి రచనలు చేశారో కూడా నేటి సాహిత్యాభిమానులకు తెలియదు. గద్య పద్య నాటక విమర్శకాది విషయములలో శాస్త్రి చూపిన మార్గములు అనేకాలు. నాటి కాలంలో శాస్త్రి గ్రంథములు విమర్శకు గురి అయినట్లు ఆధునికులలో ఎవ్వరి గ్రంథాలు కాలేదన్నది వాస్తవం. సుప్రసిద్ధ పండితుడు, కవి, విమర్శకుడు, నాటకకర్త అయిన వేదం వేంకటరాయ శాస్త్రి... వేంకట రమణశాస్త్రి, లక్ష్మమ్మ దంపతులకు డిసెంబర్ 21, 1853న చెన్నైలో జన్మించారు. 1886లో మద్రాసు క్రైస్తవ కళాశాలలో సంస్కృత పండిత పదవిని 25 సంవత్సరాలు సమర్ధ వంతంగా నిర్వహించారు. 1887లో బి.ఎ. పరీక్షలలో ఆంగ్లం, సంస్కృతం లలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణుడయ్యారు. పరవస్తు చిన్నయసూరికి సహపాఠు లైన, సంస్కృతాంధ్ర ములలో గొప్ప పండితులు అయిన తండ్రి వేంకటరమణ శాస్త్రి ప్రభావం వేంకట రాయ శాస్త్రి పై పడింది. దాని ప్రభావం వ్యవహార భాషా సాంప్రదాయం అనుసరణకు ప్రేరణ అయింది. 1899లో తెలుగు భాషాభిమాని నాటక సమాజాన్ని స్థాపించారు. ఈ సంస్థలో వెంకటరాయ శాస్త్రి వ్రాసిన నాటకాలని ప్రదర్శించే వారు. ఆయన మూల నాటకాలలో 1897లో వ్రాసిన ప్రతాపరుద్రీయ నాటకం, 1901లో వ్రాసిన ఉషా నాటకం ప్రముఖమైనవి. అనేక సంస్కృత నాటకాలను తెనుగించారు. 1916లో సూర్యారాయాంధ్ర నిఘంటువుకు ప్రధాన సంపాదకుడుగా కొంతకాలం పనిచేశారు. అముక్త మాల్యద, శృంగార నైషధ తదితర వ్యాఖ్యలు శాస్త్రి పాండిత్యానికి నిలువుటద్దాలు. ఆముక్త మాల్యద వ్యాఖ్య శతాధిక వసంతాలను చూసింది. 24-6-1920 నాడు ప్రారంభించి 20-10-1920 నాటికి పూర్తి చేసినట్లు ఆయనే తన జీవిత చరిత్రలో సుస్పష్టంగా చెప్పు కున్నారు. ఆముక్తమాల్యద - సంజీవినీ వ్యాఖ్య, భోజ చరిత్రము, శ్రీకృష్ణ దేవరాయ, విజయము-నాటకము కథా సరిత్సాగరము పలు భాగాలు, దశకుమార చరితం, శతక వ్మాయ చరిత్ర - ప్రథమ సంపుటం, చరిత్ర రచన - ప్రథమ భాగం, తెనుగు లఘు వ్యాకరణము వ్యామోహము తదితరాలు అయన ప్రముఖ రచనలు. నాగానందం, బొబ్బిలి యుద్ధం, ఉత్తరరామ చరిత, ఆంధ్ర విక్రమోర్వశీయ, ప్రతాపరుద్రీయ, ఉషా నాటకము ప్రియదర్శికాది నాటకములు, అమర కావ్యం, ఆంధ్ర హితోపదేశము - చంపువు, శ్రీ శారదా కాంచిక, ఆంధ్ర బిల్హణీయము, విక్రమార్క చరిత్రము, కావ్యాలంకార చూడామణి, మేఘ సందేశం వ్యాఖ్యానం, ఉదయన చరిత్రము, భరతాభారత రూపక మర్యాదలు, తిక్కన సోమయాజి విజయము, ఆంధ్రవ్యాకరణ సర్వస్వ తత్త్వము, ఆంధ్ర భాషా సర్వస్వ నియమ కతిపయములు, ఆంధ్ర సాహిత్య దర్పణము, విమర్శ వినోదము, ఆంధ్ర ప్రసన్నరాఘవ విమర్శనము, తానాషా అక్కన్న మాదన్నలు, ఆంధ్ర రత్నావళీ నాటిక, సారంగధర చరిత్రము, పుష్పబాణ విలాసం, రసమంజరీ, కుమార సంభవము వ్యాఖ్య, ఉదయన చరిత్రము, పంచ తంత్రం, ఆంధ్ర దశకుమార చరిత్రము తదితర రచనలు గావించారు. 1920లో ఆంధ్ర మహా సభ చేత ‘మహోపాధ్యాయ’ బిరుదు పొందారు. 1922లో ద్వారక పీఠ శంకరభగవత్పాదులచేత ‘సర్వ తంత్ర స్వతంత్ర’, ‘మహా మహోపాధ్యాయ’, ‘విద్యా దాన వ్రత మహోదధి’ అనే సత్కారాలు పొందారు. 1927లో ఆంధ్ర విశ్వకళా పరిషత్తు చేత ‘కళా ప్రపూర్ణ’ గౌరవంతో సన్మానించ బడ్డారు. 1958లో కుమార సంభవ ప్రబంధకర్త నన్నెచోడుని కవిత్వంపై వీరు రాసిన ‘నన్నెచోడుని కవిత్వము’ అనే విమర్శనా గ్రంథానికి ‘ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి’ బహుమతి లభించింది. వెంకటరాయ శాస్త్రి 1929, జూన్ 18న మద్రాసులో మరణించారు.

# సామాజిక చైతన్యానికి కలం పట్టిన మహాశిల్పి



రష్యా విప్లవ సాహిత్యానికి శిల్పి, కార్మిక వర్గపు మౌనమైన ధ్వనికి శబ్దరూపం ఇచ్చిన గొప్ప రచయిత మాక్సిం గోర్కీ. ఆయన అసలు పేరు అలెక్సీ మక్సిమోవిచ్ పేశ్కోవ్. 1868 మార్చి 28న నీజ్‌నీ నోవ్గొరోడ్ పట్టణంలో జన్మించిన గోర్కీ, 1936 జూన్ 18న మాస్కోలో మరణించాడు. తన రచనల ద్వారా సామాజిక వాస్తవికతకు స్థాపకుడిగా నిలిచిన గోర్కీ, అంతర్జాతీయ స్థాయిలో సాహిత్యానికి, విప్లవాలకు ఒక ధ్రువ తారగా మారాడు. బాల్యం నుంచి ఎదురైన కష్టాలే అయన రచనా శక్తికి మూల పునాది. తల్లిదండ్రులను చిన్న వయసులో కోల్పోయి అనాథుడిగా మిగిలిన గోర్కీ, ఎన్నో కష్టాలు తలపడి, వివిధ పని వర్గాల్లో పనిచేస్తూ జీవితాన్ని అనుభవించాడు. యాచకుడిగా, ముద్రణ కార్మికుడిగా, నౌకల్లో సహాయకుడిగా ఎన్నో జీవన పాత్రలు పోషిస్తూ, సమాజంలోని అట్టడుగు వర్గాల జీవితాన్ని దగ్గరగా గమనించాడు. ఇదే అనుభవ సంపత్తి అతని రచనలకు జీవన వివేకాన్ని అందించింది. 1892లో “మకార్ చుద్రా” కథతో రచనా ప్రస్థానాన్ని ప్రారంభించిన గోర్కీ, అనంతరం అనేక నవలలు, నాటకాలు, కథలు, వ్యాసాలు రచించాడు. వాటిలో ముఖ్యమైనవి ం “అమ్మ” (1906), “నా బాల్యం”, “నా విశ్వవిద్యాలయాలు”, “ది లోయర్ డెప్త్స్”, తదితర రచనలు. “అమ్మ” నవల ప్రపంచ విప్లవ సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిన కావ్యం. ఒక కార్మికుడి తల్లి, తన కొడుకు విప్లవ మార్గంలో పయనించడాన్ని చూసి, తానూ ఆ ఉద్యమంలో భాగమవడం అనే ఇతివృత్తం ద్వారా విప్లవ భావజాలాన్ని గుండెల్లో నాటుతుంది. ఈ నవల లెనిన్ చేత మెచ్చుకో బడింది. ప్రపంచ వ్యాప్తంగా అనేక భాషల్లో అనువాదమై, తెలుగులోనూ విస్తృత ప్రచారం పొందింది. ంష్ట్రవ ాాశీషవతీ ణవజ్ష్ట్రం నాటకంలో గోర్కీ, పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న వర్గాల జీవితాన్ని నిర్మోహమాటంగా చిత్రించాడు. మానవ అశక్తి, ఆశ, నిరాశలను గాఢంగా దర్శించిన ఈ నాటకం, తాత్వికతకు చేరువైన వాస్తవిక చిత్రణగా నిలుస్తుంది. “నా బాల్యం”, “నా విశ్వవిద్యాలయాలు” వంటి స్వీయ చరిత్రాత్మక రచనలు గోర్కీ జీవితాన్ని అక్షర రూపంలో చెరిపి వేయకుండా నిలిపే ప్రయత్నంగా పేర్కొనవచ్చు. రచయిత గానే కాక, రాజకీయ చింతన కారుడిగా గోర్కీ ప్రభావం విశేషం. సోషలిస్ట్ భావజాలాన్ని సమర్థించిన గోర్కీ, బోల్షెవిక్ విప్లవానికి మద్దతు తెలిపాడు. లెనిన్‌తో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నా, కొంతకాలం స్టాలిన్ విధానాలను విమర్శించాడు. కానీ తరువాత అధికారంతో మెలగడం ప్రారంభించాడు. ఈ మార్పు ఆయన వ్యాపకమైన విప్లవ ఆత్మ చింతనకు సంకేతంగా మారింది. గోర్కీ రచనలు కాలాతీతమైన సామాజిక సందేశాల ప్రతి రూపాలు. వాస్తవికత, మానవతా స్పర్శ, శ్రమ జీవుల జీవన పోరాటాలే ఆయన సాహిత్య శైలికి మూలాధారాలు. సోవియట్ యూనియన్‌లో ఆయన పేరు మీద నగరాలు, వర్సిటీలు, సంస్థలు స్థాపించ బడ్డాయి. ప్రపంచ వ్యాప్తంగా విప్లవ కారులకు, సామాజిక సంస్కర్తలకు ఆయన రచనలు ప్రేరణగా నిలిచాయి. గోర్కీ జీవితం మనకు ఒక మూల సందేశాన్ని అందిస్తుంది ం సాహిత్యం వినోదానికి మాత్రమే కాదు, సమాజాన్ని మేల్కొలిపే శక్తిగా నిలవాలన్నది నిజమైన రచయిత ధర్మం. దుఃఖాల దారుల్లో నడిచి వెలుగుకు దారిచూపిన ఆయన జీవితమే ఈ ధర్మానికి ప్రత్యక్ష సాక్ష్యం. అన్యాయానికి ఎదిరించిన కళాన్ని, సమాజ మార్పుకు శబ్దాన్ని అందించిన కలాన్ని గోర్కీ కలం మలిచింది. అలాంటి కలం నుంచి జారిన ప్రతి అక్షరం ం సమాజపు మార్పు కోసం శ్రమజీవుల గుండె చప్పుళ్ళ ప్రతిధ్వనిగా మారింది. మాక్సిం గోర్కీ రచనలు యుగయుగాలకూ సామాజిక సమరానికి శబ్దరూపంగా నిలుస్తాయి.

# గండవరం జీవితం నాటక రంగానికి అంకితం

గండవరం సుబ్బరామిరెడ్డి (1937 - జూన్ 18, 2017) ప్రముఖ నాటక రచయిత, నటులు, దర్శకులు, నిర్వహకులు, విమర్శకులు. ఆయన 1937 సంవత్సరంలో జానకమ్మ, బలరామిరెడ్డి దంపతులకు నెల్లూరు జిల్లా లోని గూడూరులో జన్మించారు. ఉన్నత పాఠశాల చదువు గూడూరులో పూర్తిచేసి, నెల్లూరు లోని వి.ఆర్.కాలేజీలో బి.ఏ పట్టభద్రులయ్యారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సహాయ కార్యదర్శిగా పనిచేసి, 1995లో పదవీ విరమణ చేశారు. 1952నుండే రంగస్థలంతో అనుబంధం ఉంది. విద్యార్థిగా ఉన్నప్పుడే మమత అనే నాటిక రాసి స్కూలు వార్షికోత్సవాలలో ప్రదర్శింప చేసారు. నెల్లూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి నాటక పోటీల్లో ఏది మార్గం అనే నాటిక రాసి ప్రదర్శింపచేసి, ఉత్తమ నిర్వహణ బహుమతి పొందారు. నాటక రచన, పాత్ర పోషణ, విమర్శ, పరిశోధన వీరి ప్రత్యేకతలు. మన ఊరు, శిఖరం కూలింది, వెంటాడే నీడలు అనే రంగస్థల నాటికలు, నీరు పల్లమెరుగు, చీమలు పెట్టిన పుట్టలు, నయనతార అనే రేడియో నాటకాలు రాశారు. వెలుగు పూలు అనే కార్యక్రమానికి 105 ఎపిసోడ్‌ల స్క్రిప్ట్ రాశారు. నాటకరంగం పై సుమారు 300 వ్యాసాలు వివిధ పత్రికలకు రాశారు. తెలుగు నాటకరంగం పైన, అటు పాశ్చాత్య నాటకరంగం పైన పరిశోధన చేసి ఆధునిక తెలుగు నాటకం అనే పుస్తకంగా 1860నుంచి 1985 వరకు వచ్చిన మార్పులు రాశారు. గ్లింప్సెస్ ఆఫ్ తెలుగు డ్రామా అనే పేరుతో ఇంగ్లీషులో తెలుగు నాటక రచయితల రచనలపైన గ్రంథం రచించారు. మూడు ప్రసిద్ధ నాటకాలు అయిన వరవిక్రయం, నిజం, గయోపాఖ్యానం పైన విమర్శనాత్మక గ్రంథాలు రాశారు. ఆంధ్రదేశంలోని తెలంగాణ, ఆంధ్రా రాయలసీమ జిల్లాలలోనే కాక రాష్ట్రేతర పరిషత్తుల్లో కూడా నిర్వహించిన ఎన్నో నాటక పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. అనేక ప్రతిష్ఠాత్మక పరిషత్ నాటకాలకు 77సార్లు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. అమెరికాలోని తెలుగు సంస్థ ఆటావారు 1998లో నిర్వహించిన ప్రపంచ నాటక రచన పోటీలకు కూడా న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. సుమారు మూడుసార్లు అమెరికాలో పర్యటించి అక్కడి రంగస్థల విశేషాలను గమనించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురించిన గ్రంథానికి సంగ్రహ సంపాదకులుగా వ్యవహరించి నాటక విజ్ఞాన సర్వస్వం అనే గ్రంథాన్నినాటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు. ఉత్తమ సాహితీ విమర్శకునిగా ఆరాధనా జవ్వాది ట్రస్ట్, లలిత కళాసమితి వారి ఉగాది పురస్కారం, విశేష నాటక రంగ కృషివలుడుగా నార్ల ఫౌండేషన్‌వారి పురస్కారం, అభినయ స్టేజ్ అవార్డ్ తంగిరాల కృష్ణప్రసాద్ స్మారక అవార్డులు పొందారు. జీవన సాఫల్య పురస్కారం (ప్రగతి కళామండలి, సత్తెనపల్లి- త్యాగరాయ గానసభ, హైదరాబాదు, 8 ఆగస్టు 2016 తదితర అవార్డులు అందు కున్నారు. గూడూరులోని సాంస్కృతిక సమ్మేళనం, కాళిదాసు కళానికేతన్ లకు వ్యవస్థాపక సభ్యులుగా ఉంటూ సుమారు 50 సంవత్సరాలపాటు రాష్ట్రస్థాయి నాటక పోటీలు, సంగీత పోటీలు నిర్వహించారు. ఆయన 2017, జూన్ 18న హైదరాబాద్ లో మరణించారు

# జన్నారం ఐటిఐ కళాశాలలో ప్రిన్సిపాల్ ఇష్టారాజ్యం

## నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతున్న ఉన్నతాధికారులు..

## ఐటీసీ సెంటర్ కు ప్రభుత్వం పంపిణీ చేసిన కారును తన సొంత అవసరాలకు వాడుకుంటున్న ప్రిన్సిపాల్..





**జన్నారం,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జూన్ 17 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ బండి రాములు ప్రభుత్వ నిబంధనాలను తుంగతుర్తి కళాశాల తన సొంత మైనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామం వద్ద సాంక్షన్ అయిన ఐటిసి సెంటర్ కు ప్రయోగశాలలో విద్యార్థుల అవగాహన నిమిత్తం ప్రభుత్వం ఒక ఎలక్ట్రికల్ కారును పంపిణీ చేసింది.దానిని విద్యార్థుల ప్రయోగ నిమిత్తం కళాశాలలో జిల్లా కలెక్టర్ స్థాయి మీటింగ్ జరిగినప్పుడు మాత్రమే ఆ కారును ప్రిన్సిపాల్ ఉపయోగించుకోవాలి కానీ ఇక్కడ జన్నారం ప్రిన్సిపాల్ బండి రాములు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అతనితోపాటు అక్కడ పని చేస్తున్న నలుగురు ఆ కారును తన సొంత అవసరాలకు వాడుకుంటూన్నారు.ఓ రోజు ప్రిన్సిపాల్ తో సహా నలుగురు ఆకారులోకి జగిత్యాల్ వైపు తన సొంత ఇంటికి వెళ్తుండగా ఓ వ్యక్తి వారిని వెంబడించి జన్నారం కలమడుగు వరకు వెళ్లి ఫోటోలు తీశారు.మరో రోజు అదే కారులో ఓ కంప్యూటర్ ఆపరేటర్ ప్రిన్సిపాల్ తో సహా ముగ్గురు జగిత్యాల వైపు వెళ్తుండగా ఆ విషయమై ఉన్నత అధికారి ఆర్డిడి కి సమాచారాన్ని అందించగా వెంటనే ఆర్డిడి ప్రిన్సిపాల్ కు ఫోన్ చేసి మీరు ఎక్కడ ఉన్నారు లొకేషన్ పంపించండి అనగా కంగుతిన్న ప్రిన్సిపాల్ ఐటీసీ సెంటర్ కిష్టాపూర్ కు వెళు_న్నామని అబద్ధాలు చెప్పారు.వారు ప్రయాణిస్తున్న కారు ఫోటో లొకేషన్ పంపమని ఆర్డిడి కోరగా మాటలలో కారును వినక్కుతింపి కలమడుగు గొర్రెల కేంద్రం వద్ద ఉన్నట్టు లొకేషన్ పంపించారు. 20 నిమిషాల తర్వాత వెనక్కు తిరిగి ఐటీసీ సెంటర్ కు వెళ్లి మేము ఐటిసి సెంటర్లో ఉన్నామని ఆర్డీడీకి ప్రిన్సిపాల్ చెప్పడం గమనార్హం. వీరి తతంగం ప్రతిరోజు ఇలాగే కొనసాగుతుంటే బయటి పౌరులు కొంతమంది వీరిపై దృష్టి సారించి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు.ఐటీసీ సెంటర్ కు వెళ్తున్న ప్రిన్సిపాల్ కవ్వాల్ కాకుండా కలమడుగు వైపు ఎందుకు వెళ్లారు.ఆర్డిడి సమాధానం ఎందుకు అడగలేకపోయారు.అడిగిన వారు ఇచ్చిన సమాధానమేమిటి ప్రతిరోజూ ప్రిన్సిపాల్ సహా నలుగురు ఇదేతతంగన్ని కొనసాగిస్తుంటే వారిపైన ఉన్నతాధికారి నామమాత్రపు తనిఖీలు చేసి చేతులు దులుపుకున్నారే తప్ప..ఎందుకు చర్యలు తీసుకోలేదు అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.జన్నారం ఐటిఐ కళాశాలలో జరుగుతున్న ఆరాచకాలతోని ఆ కళాశాలలో ఆడపిల్లలు అడ్మిషన్ తీసుకోవడానికి జంకుతున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి.ఆ కళాశాలలో జరుగుతున్న అక్రమాలు ఇంకా చాలానే ఉన్నాయి.వీటిని మా పత్రిక రోజు ఒక కథనంతో మీ ముందుకు ఉంటుంది వీటిపై ఉన్నతాధికారుల స్పందన ఎలా ఉంటదో వేచి చూడవలసి ఉంది.

# ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి.. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత





రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్

**రాజేంద్రనగర్,జూన్17(సూర్యరేఖ)** భవిష్యత్ తరాల మేలు కోసం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రజలు కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు.సోమవారం భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా ఉప్పర్ పల్లి ప్రభుత్వ పాఠశాల,పోచమ్మ దేవాలయం,బిజెపి పార్టీ కార్యాలయం దగ్గర మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ హాజరయ్యారు.అనంతరం వై.శ్రీదర్ మాట్లాడుతూ. ప్రజలు పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు.చెట్ల ప్రాముఖ్యతను పాఠ్యపుస్తకాల్లో చదువుకున్నామని గుర్తు చేశారు.ఇప్పుడున్న పరిస్థితిలో అంతరించిపోతున్న అడవులను కాపాడే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.మొక్కలను పెంచడంతో స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు.ఈ మేరకు అందరూ సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు.రాబోయే తరం,పుట్టబోయే పిల్లల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నా. మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలన్నా..ప్రతి రోజూ మొక్కలకు నీళ్లు పోసే విధంగా పిల్లలకు అలవాటు చేయాలన్నారు. మనం పర్యావరణాన్ని పరిరక్షించుకుంటే.. పర్యావరణం మనల్ని రక్షిస్తుందన్నారు.ఇప్పటికే కాలుష్యంతో పలువురు క్యాన్సర్ బారిన పడుతున్నారని..మరణాలు సంభవిస్తున్నాయన్నారు.ప్రతి ఒక్కరూ తమ పరిసర ప్రాంతాలను పచ్చదనంతో నింపి కాలుష్యరహితంగా తీర్చిదిద్దుకోవడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.వర్షాకాలంలో మొక్కలు నాటి రాబోయే తరానికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన అవసరం మనపై ఉందన్నారు.ప్రతీ ఒక్కరు సావూజిక బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి మేకల వనిత రెడ్డి,బొక్క బాల్ రెడ్డి,కోరని సదానంద్ సత్యనారాయణ ముదిరాజ్,హరికిషన్ జి,సోల్కర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి మల్లేష్ చారి వెంకటేష్ ,శ్రీనివాస్ రెడ్డి,సిద్దేశ్వర్ సురేందర్ వేణు స్వప్నరెడ్డి యాదయ్య విజయ్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి,పవన్,హరి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ డైనమిక్ లీడర్ శ్రీకాంత్ సాగర్ జన్మదిన వేడుకలు..



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్17(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ సీనియర్ డైనమిక్ లీడర్,నగర కౌన్సిల్ మెంబర్ శ్రీకాంత్ సాగర్ జన్మదిన వేడుకలు గుడిమల్కాపూర్ డివిజన్ భాజపా అభివృద్ధి కార్యాలయంలో ఘనంగా జరిగియి. భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజక వర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ సాగర్ ను మర్యాదపూర్వ కంగా కార్యాలయానికి ఆహ్వానించి శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాధాకృష్ణయాదవ్, సందేశ్ యాదవ్ బుచ్చి యాదవ్, ప్రవీణ్ యాదవ్,లక్ష్మీకాంత్ యాదవ్,నాగరాజు,కెప్టెన్,బబ్లు,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసి.'బి'వర్గానికి చెందిన దూదేకుల కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి..



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్17(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో బిసి.'బి' వర్గానికి చెందిన దూదేకుల (నూరబాషా) కులం అనేక దశాబ్దాలుగా సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయకంగా అన్ని రంగాలలో తీవ్రంగా వెనుకబడి ఉంటుందని ముస్లిం దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రాజమ్మద్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ...ఈ వర్గానికి ఇప్పటికీ సముచిత గుర్తింపు,సరైన ప్రాతినిధ్యం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో సమాన భాగస్వామ్యం దక్కకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.ప్రస్తుతం వర్తించుతోన్న 125వ జీవో వెలువడి 16 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ దాని స్ఫూర్తి మేరకు దూదేకుల వర్గానికి ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు జరగకపో వడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందని విద్య ఉపాధి నాయకత్వ స్థాయిల్లో నేటికి మార్పు లేకపోవడంతో ప్రత్యేక కార్పొరేషన్ అవసరం అత్యంత కీలకంగా మారిందని మహమ్మద్ రాజమ్మద్ అభిప్రాయపడ్డారు. కార్పొరే షన్ ఏర్పాటు వల్ల కలుగబోయే ప్రయోజనాలు వివరిస్తూ. ప్రత్యేక బడ్జెట్ కేటాయింపు,ఉపాధి,స్వయం ఉపాధి రుణాల సరఫరా విద్యా ప్రోత్సాహకా లు,వృత్తిపరమైన శిక్షణా కార్యక్రమాలు సామాజిక నాయకత్వ వికాసానికి అవకాశం కలుగుతుందన్నారు.పై డిమాండ్‌ను న్యాయబద్ధంగా పరిశీలిం చి,సమాజంలో సమానతను నిలబెట్టే దిశగా దూదేకుల వర్గానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మహమ్మద్ రాజమ్మద్ విజ్ఞప్తి చేశారు.

## అరుణాచలేశ్వరున్ని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు..




**ఉప్పల్,జూన్17(సూర్యరేఖ)**అరుణాచలంలోని అరుణాచలేశ్వరున్ని ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం జనుంపల్లి వెంకటేశ్వరరెడ్డి,గడ్డం రవికుమార్,కడ్తాల్ రాజేష్,స్థానిక చిత్తూరు జిల్లా నాయకులు లీలా కుమార్,చక్రవర్తి,లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అరుణాచలం ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... అరుణాచలం దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

## శబరిమలలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కె.మదన్మోహన్ రావు



**ఎల్లారెడ్డి,జూన్17(సూర్యరేఖ)** కేరళ రాష్ట్రంలోని శబరిమలలో బంగారు కోవెలలో కొలువై ఉన్న కలయుగ దైవం ధర్మశాస్త్ర శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామిని మంగళవారం తెల్లవారు జామున ఎల్లారెడ్డి శాసనసభ్యులు కె.మదన్మోహన్ రావు తన తనయుడు కార్తీక్ రావుతో కలిసి దాదాపు 7కిలోమీటర్ల చిన్నపాదం కొండ కాలినడకతో వెళ్లి దర్శించుకున్నారు.కేరళ ట్రావెన్ కోర్ సంస్థనం అధికారులు ప్రోటో కాల్ ప్రకారం దర్శనం కల్పించారు.సోమవారం రాత్రి శబరిమల కొండకు కాలి నడకన చేరుకున్న ఎమ్మెల్యే,రాత్రి స్వామిని ఒకసారి దర్శించుకొని,మళ్ళీ సుప్రభాత సేవలో ఎమ్మెల్యే అయ్యప్పను దర్శించుకున్నారు.అక్కడి నుండి మళ్ళీ కాలినడకనే కొండా దిగి అయ్యప్ప స్వామి పెరిగిన ప్రాంతం అయినా పండాలని రాజ్యానికి వెళ్లి అక్కడి నుండి హైదరాబాద్ తిరుగు ప్రయాణం అయ్యారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేయాలి

**యంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి,ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, యంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్**



**బెల్లంపల్లి,జూన్17 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేయాలని నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామికి యంసిపిఐయు) జిల్లా కార్యదర్శి,ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ యంసిపిఐ (యు) జిల్లా సహాయకార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ... విద్యార్థుల,యువకుల పోరాట ఫలితంగా అప్పటి ప్రభుత్వం1993 సంవత్సరంలో బెల్లంపల్లి కేంద్రంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసిందని,బెల్లంపల్లి సింగరేణి ప్రాంతం కావున ఈ కళాశాలలో మైనింగ్,ఎలక్ట్రికల్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇతర కోర్సులను అందుబాటులో ఉంచిందని తెలిపారు. ప్రతి సంవత్సరం వందలాదిమంది విద్యార్థులు ఈ కోర్సులను అభ్యసిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేయాలని,ఇక్కడి ప్రజలు విద్యార్థులు కోరుకుంటున్నారని తెలిపారు. రాజకీయ నాయకులు ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఈ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేస్తామని కల్లబొల్లి మాటలు ప్రజలను మభ్యపెడుతూ మోసగిస్తున్నారని నాటినుండి నేటి వరకు పాలిటెక్నిక్ కళాశాలగానే మిగిలిందని,ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా చొరవ తీసుకొని అప్గ్రేడ్ చేయించలేదని తెలిపారు. దీనివల్ల విద్యార్థులు కరీంనగర్ వరంగల్ హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే స్తోమత లేక సాంకేతిక విద్యకు (ఇంజనీరింగ్) దూరమవుతున్నారని,గత సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది కళాశాలలను ఇంజనీర్ కళాశాలలుగా అప్గ్రేడ్ చేయడం జరిగిందని, అందులో బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల పేరు లేకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేసి విద్యార్థుల ఉన్నత విద్యకు తోడ్పాటును అందిస్తూ,వారికి సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు,ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గ పేద ప్రజలకు అండగా.. వైద్యానికి రూ 2.50 లక్షల ఆర్థిక సహాయం..



VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad
Ph.No. 040-2345046
Fax No. 040-2345994

CHIEF MINISTER'S OFFICE

Lr. No.5900/CMRF-LOC/2025. Dated:10-06-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI MADAN MOHAN RAO K , MLA - YELLAREDDY, dt.:09-06-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of R KISHAN, S/O BHUSAIAH, 1-3/2, YERRARAM VILLAGE, KAMAREDDY to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.**2,50,000/-** (**Rupees Two Lakh Fifty Thousand Only**) to undergo TLIF.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI MADAN MOHAN RAO K ,
MLA - YELLAREDDY

Copy to:
R KISHAN,
S/O BHUSAIAH,
1-3/2, YERRARAM VILLAGE, KAMAREDDY

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

**ఎమ్మెల్యే మదన్మోహన్**



**కామారెడ్డి,జూన్17(సూర్యరేఖ)** ఎల్లారెడ్డి నియోజకవర్గం నాగిరెడ్డిపేట మండల ఎర్రారం గ్రామానికి చెందిన కిషన్ కి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆపరేషన్ తప్పనిసరి చేసుకోవాలని వైద్యులు వెల్లడించారు.ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కిషన్ కుటుంబసభ్యులు ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం రూ.2.50 లక్షలను మంజూరు చేయించి ఎల్ఓసి ఇచ్చారు. నిత్యం ప్రజల్లో ఉండీ ప్రజల కష్ట సుఖాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మదన్మోహన్ కు ఎల్లారెడ్డి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బెల్లంపల్లి 13వ వార్డులో ఇందిరమ్మ,ప్రొసీడింగ్ మంత్రాలను అందించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్







**బెల్లంపల్లి,జూన్17(సూర్యరేఖ)**టిపిసిసి ఓబిసి స్టేట్ వైస్ చైర్మన్,13వ వార్డు మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి అధ్యక్షతన 13వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేసి ముగ్గు పోసి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారుకూరి రామచందర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత ముచ్చర్ల మల్లయ్య,చిలుముల శంకర్ మునిమంద రమేష్, గేల్లి రాజలింగు,రాములు నాయక్ జమ్మికుంట విజయకుమార్ దామెర శ్రీనివాస్ ఖదీర్ బాయ్ వెంకట్ యాదవ్,ఎలుక ఆకాష్ బండి రాము,పోలి శ్రీనివాస్,గుజ్జ రవి,కొమ్ముల సురేష్,కొక్కెర చంద్రశేఖర్,యూత్ కాంగ్రెస్ నాయకులు,పార్టీ కార్యకర్తలు,వార్డు ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

## దేశంలో రెండు విడతల్లో జన,కుల గణనపై కేంద్రం నిర్ణయం హర్షనీయం..

**మల్లాపూర్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశవరం ఆంజనేయులు**



**ఉప్పల్,జూన్17(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం దేశంలో రెండు విడతల్లో జన,కుల గణన చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకోవడం పట్ల మల్లాపూర్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...1931 తర్వాత తొలిసారిగా జన గణనలో కులాల వివరాలు కూడా సేకరించడం పట్ల ఆయన అభినందనలు తెలియజేశారు.ఈసారి జనాభా గణన డిజిటల్ పద్ధతిలో మొబైల్ అప్లికేషన్ల ద్వారా నిర్వహించే కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం కూడా కల్పించడం అభినందించదగిన విషయం అన్నారు.ఈ ప్రక్రియ కోసం సుమారు 34 లక్షల ఎన్యూమరేటర్లు,సూపర్ వైజర్లు1.3 లక్షల మంది ఇతర సిబ్బందిని నియమిస్తామని ప్రకటించడం పట్ల కేంద్రానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.2026 అక్టోబర్ 1నాటికి జమ్మూ కాశ్మీర్,ఉత్తరాఖండ్, హిమాచల్,లడఖ్ జన గణన పూర్తి చేసి, 2027 మార్చి 1 నాటికి మిగిలిన రాష్ట్రాల్లో జన గణన కంప్లీట్ చేస్తామని కేంద్రం ప్రకటించిన పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.కుల గణన పగడ్బందీగా నిర్వహించాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## శ్రీనల్ల పోచమ్మదేవి,శ్రీమాత మహంకాళిదేవి బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా దోర్తుల శ్రీనివాస్..



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్17(సూర్యరేఖ)**సబ్జిమండి శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవి శ్రీశ్రీశ్రీ మాత మహంకాళి దేవి 103వ ఉమ్మడి బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా దొర్తుల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.ఈ కార్య క్రమంలో గౌరవ సలహాదారులు కట్ట రాజయ్య,గూడబోయిన శివరత్నం కట్ట శివరాజ్,జలగరి వేణు,బుర్ర వేణు కుమార్ గౌడ్,కట్ట నర్సింగరావ్ అవుశెట్టి శ్యాంసుందర్,గుడుమని అశోక్ కుమార్,గాండ్ల నిరంజన్ బాబు,ప్యాట నందకిషోర్,తదితర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య..





**నిజాంపేట,జూన్17(సూర్యరేఖ)** మండల పరిధిలో కల్వకుంట గ్రామానికి చెందిన వల్లకాటి శ్రీనివాస్(51)గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధ పడుతూ వారి సంసార విషయంలో తరచూ గొడవ పడుతుండగా మంగళవారం మృతుని భార్య సరిత,తన కూతురు హాసిని,కొడుకు భవీత్ సాయి,లను తీసుకొని పుట్టింటికి వెళ్లిపోగా,మృతుడు భార్య పిల్లలు వెళ్లిపోవడంతో మనస్థాపం చెంది,తన ఇంట్లో తలుపులు వేసుకొని నైలాన్ తాడుతో దూలానికి ఉరి వేసుకొని మరణించడం జరిగింది.మృతుని తమ్ముడు వెంకటస్వామి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నిజాంపేట ఎస్ఐ రాజేష్ పేర్కొన్నారు.

# లక్ష్మీనారాయణకాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లూకాస్ ప్రమాణ స్వీకారం




ముఖ్యఅతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,జూన్17 (సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్‌లోని లక్ష్మీనారాయణకాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా లూకాస్ మరోసారి ఎన్నికయ్యారు.దీంతో పాటు కాలనీలోని శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ ఛైర్మన్‌గా మధుబాబు ఎన్నికయ్యారు.వీరిద్దరి ప్రమాణ స్వీకారానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు.కార్యక్రమంలో అధ్యక్షుడు పసల లూకాస్,గౌరవ అధ్యక్షులు వెంకట్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి,చీఫ్ అడ్వైజర్ నాగేశ్వరరావు చైర్మన్ మధుబాబు వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డు రవీందర్,ఉపాధ్యక్షుడు మదల్ వల్లి,సునీల్, అడ్వైజర్లు అశోక్ గౌడ్ నిరంజన్ శ్రీను ఎస్.కె.మదర్, సంజీవ యాదవ్,సంయుక్త కార్యదర్శి,భాస్కర్ దాస్, మురళిరెడ్డి నరసింహ చారి,డీజే నాగేష్,చాంద్ భాష, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పూర్ణచంద్రారెడ్డి బీ.రఘు బాలు, ఇస్మాయిల్ సతీష్ టెంపుల్ వైస్ చైర్మన్, నాగరాజు పరమేష్ సుధాకర్,ట్రెజరర్ ఆర్టీసీ వేణు, లీగల్ అడ్వైజర్ సత్యనారాయణ,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానిగా మోడీ అధికారం చేపట్టి 11 ఏళ్లు పూర్తి... మొక్కలు నాటిన బిజెపి నాయకులు



ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్



**ఉప్పల్,జూన్17(సూర్యరేఖ)** భారత్ ప్రధాని నరేంద్రమోదీ ప్రధానిగా అధికారం చేపట్టి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా "సంకల్పం తో సహకారం" జాతీయ,రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు" అమ్మ పేరుతో మొక్క"అనే కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజకవర్గంలోని చిల్కానగర్ డివిజన్ దళిత మోర్చా అధ్యక్షుడు దాసరి యాదగిరి ఆధ్వర్యంలో చిలుకనగర్ లోని మల్లన్నగుడి ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, బిజెపి నాయకులు పాల్వంచ విట్టల్,తిరుపతి సత్యనారాయణ,షామీర్పేట చంద్రయ్య, ఓర్సు శేఖర్,జెర్రిపోతుల బాలకిషన్ బోద విద్యాసాగర్ దర్గ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవసాని బాలచందర్ మాట్లాడుతూ ప్రధాని మోడీ నేతృత్వంలో పీఎం ఆవాస్ యోజన పీఎం ఉజ్వల యోజన,జన్ ధన్ యోజన ఆయుష్మాన్ భారత్ వంటి కార్యక్రమాలు గృహనిర్మాణం,శుభ్రమైన వంట ఇంధనం బ్యాంకింగ్ ఆరోగ్య సంరక్షణకు ప్రాప్యతను మెరుగుపడ్డాయన్నారు డిబిటి,డిజిటల్ సమగ్రత, గ్రామీణ మౌలిక సదుపాయాల ప్రోత్సాహం పారదర్శకతతో చివరి వ్యక్తి వరకు ప్రయోజనాల వేగవంతమైన డెలివరీని చేపట్టారన్నారు ఇందువల్లే 25 కోట్లకు పైగా ప్రజలు పేదరికాన్ని జయించగలిగారని కొనియాడారు ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి పౌరుడికి గౌరవంతో జీవించే అవకాశం ఉన్న సమగ్ర స్వావలంబన భారతదేశాన్ని నిర్మించడానికి కట్టుబడి ఉండడం వల్లే మోడీకి ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు. 11ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధానమంత్రి మోడీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# హబ్సిగూడలో బడి గంట మోగింది అంగన్ వాడి పిలుస్తోంది కార్యక్రమం




## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్

**ఉప్పల్,జూన్17(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ లో బడి గంట మోగింది..అంగన్ వాడి పిలుస్తోంది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఆధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ హాజరయ్యారు. సీడిపిఓ స్వాతి,హబ్సిగూడ డివిజన్ వెంకటరెడ్డి నగర్ లో అంగన్వాడీ టీచర్ సాయిప్రభ ఆధ్వర్యంలో అమ్మమాట -అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం సామూహిక అక్షర అభ్యాసం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి తో ప్రతి సంవత్సరం కొత్త ఆలోచనతో అంగన్వాడీ కేంద్రాలు అభివృద్ధి బాటలో నడిపిస్తామని పేర్కొనడం జరిగిందన్నారు.అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య పౌష్టికాహారం పిల్లల మేధస్సు అభివృద్ధి గురించి అవగాహనా చేయడమైనది.ఈ కార్యక్రమంలో సీడిపిఓ స్వాతి సూపర్వైజర్ కి.రవిత, మేడ్చల్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిషోర్,హబ్సిగూడ డివిజన్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఆకుల సురేష్ బాబు,సుమిత్,పిల్లల తల్లిదండ్రులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ దండోరా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా చేపట్టాలి..



**నిజాంపేట,జూన్17(సూర్యరేఖ)** మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 31వ మాదిగ దండోరా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రతి మండలంలోని గ్రామాలలో పార్టీలక అతీతంగా ప్రజా ప్రతినిధులు,కుల సంఘాలతో జెండా ఆవిష్కరణ చేసి దండోరా పండుగను ఘనంగా నిర్వహించాలని ఆదేశించడంతో మంగళవారం నిజాంపేట మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా ఇన్చార్జ్ విజయ్ మాదిగ ఉషన్న మురళి మాదిగ,హాజరయ్యారు.ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్మాట అమర్,ఉపాధ్యక్షుడు కొమ్మాట రాజు, ప్రధాన కార్యదర్శి రామస్వామి,సీనియర్ నాయకులు సుధాకర్,భీమసేన స్వామి రామస్వామి, శీను స్వామి రాజు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ..



**నిజాంపేట,జూన్17(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన పడమటి దేవరాజు,కు రూ.24వేల సీఎంఆర్ఎఫ్ మంజూరు కాగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులకు సహకరించిన మెదక్ ఏమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మైనంపల్లి హనుమంతరావు,లకు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రాంరెడ్డి,డైరెక్టర్ బాజారమేష్,కాకి రాజయ్య,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మల్లేశం,మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, బొమ్మన శ్రీనివాస్ బిక్షపతి,గుండా ఎల్లం,తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంటలో అక్షరాభ్యాస కార్యక్రమం..



**నిజాంపేట,జూన్17(సూర్యరేఖ)** మండలంలోని కల్వకుంట ప్రైమరీ స్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమంతో పాటు పాఠ్య పుస్తకాల పంపిణీ చేపట్టారు.అలాగే స్కూల్ బ్యాగ్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఆర్టీఏ అధికారులు స్కూల్ బస్సులు, వ్యాన్ లపై ముమ్మర తనిఖీలు..

**సుమారు 60 వాహనాలను సీజ్ చేసిన ఉప్పల్ ఆర్టీఏ అధికారులు**




**ఉప్పల్,జూన్17(సూర్యరేఖ)** ఉప్పల్ వెహికిల్ ఇన్స్పెక్టర్ రవిందర్ రెడ్డి అధ్వర్యంలో స్కూల్ బస్సులు,వ్యాన్ల,ఇతర వాహనాలను బుధవారం ఆర్టీఏ అధికారులు తనిఖీలు నిర్వహించారు.స్కూల్స్ ప్రారంభమైన ఇప్పటివరకు జరిగిన మూడు రోజుల తనిఖీలలో ఉప్పల్,రామంతపూర్,ఉప్పల్ డిపో,నాచారం, తదితర ప్రాంతాల్లో సుమారు 60 వాహనాలను సీజ్ చేసినట్లు ఉప్పల్ ఆర్టీఏ వెహికిల్ ఇన్స్పెక్టర్ రవిందర్ రెడ్డి తెలిపారు.గత ఐదేళ్లుగా ఫిట్నెస్ లేకుండా యదేచ్ఛంగా తిరుగుతున్న వాహనాలను గుర్తించి,సేజ్ చేస్తూ,అధిక ఫైన్ వేస్తున్నారు.ఫిట్నెస్ లేని వాహనాలు,నాన్ ట్రాన్స్పోర్ట్ వాహనాలు స్కూల్స్,కళాశాలలో తిరుగుతున్నట్లు ఆర్టీఏ అధికారులు గుర్తించారు.నిబంధనాలు అతిక్రమించే వాహనాలపై చర్యలు తప్పవని ఉప్పల్ ఆర్టీఏ వెహికిల్ ఇన్స్పెక్టర్ రవిందర్ రెడ్డి హెచ్చరించారు.

# భోజగుట్టలో రోడ్డును ఆక్రమించిన అక్రమ నిర్మాణాలు కూల్చివేత





**నాంపల్లి,హైద్రాబాద్,జూన్17(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ భోజగుట్టలో రోడ్డును ఆక్రమించిన అనుమతులు లేని ఇండ్లను, గుడిసెలను,దుకాణాలను కుల్సుంపురా,ఆసిఫ్ నగర్ ఏసిపి,ల అధ్వర్యంలో భారీ పోలీసుల బందోబస్తును ఏర్పాటు చేసి ఆసిఫ్ నగర్ తహసీల్దార్ జ్యోతి పర్యవేక్షణలో కూల్చివేశారు. ఇక్కడ నివసిస్తున్న కుటుంబాలు తమ ఇండ్లను కూల్చవద్దని కొద్దిసేపు అడ్డుకున్నారు.దీంతో పలువురిని పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ విషయమై తమకు ముందుగా సమాచారం కూడా ఇవ్వలేదని బాధితులు ఆరోపిస్తుండగా అధికారులు మాత్రం తాము ముందుగానే సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆసిఫ్ నగర్ తహసీల్దార్ జ్యోతి మాట్లాడుతూ. భోజగుట్టలో అసంపూర్తి నిర్మాణాలతో మిగిలిన డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కాగా ప్రస్తుతం తాము తొలగించిన నిర్మాణాలు దారిని,రోడ్డును ఆక్రమించి దుకాణాలు గుడిసెలు నిర్మించారని అన్నారు.దారిని ఆక్రమించడం వల్ల నిర్మాణానికి ఆటంకాలు ఏర్పడు తున్నాయని కూల్చివేతలు చేపట్టామని ఆమె అన్నారు. ఈ క్రమంలో కూల్చివేతలు చేపట్టామన్నారు. భోజగుట్టలో ఇప్పటికే 1824 పట్టాలు అందించామని అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలు పూర్తి చేసి పట్టాలు ఇచ్చిన 520 మందికి డబుల్ బెడ్రూం ఇండ్లను అందజేస్తామన్నారు.

## సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్





**ఉప్పల్,జూన్17(సూర్యరేఖ)** అల్వాల్ ప్రాజెక్ట్ ఉప్పల్ సెక్టార్ పరిధిలోని నాచారం ఇంద్రనగర్ అంగన్వాడీ కేంద్రంలో అమ్మమాట.. అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని దీనిద్వారా పిల్లలలో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో అల్వాల్ ప్రాజెక్టు సిడిపిఓ స్వాతి మాట్లాడుతూ. అంగన్వాడి కేంద్రంలో అందించే పూర్వ ప్రాథమిక విద్య ఆటపాటల ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయిజన్ శేఖర్,అల్వాల్ ప్రాజెక్ట్ సిడిపిఓ స్వాతి,ఉప్పల్ సెక్టార్ సూపర్వైజర్ వెంకటరమణ ఎన్జీవో చైతన్య ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు,స్థానిక నాయకులు,చిన్నారుల తల్లిదండ్రులు,అంగన్వాడీ టీచర్స్,హెల్పర్ పాల్గొన్నారు.

# శివరాంపల్లి రైల్వే గేట్ రహదారిని పునరుద్ధరించాలి





రైల్వే డీజీఎం ఉదయ్ నాథ్ కోట్లను మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,జూన్17(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం శివరాంపల్లి రైల్వే గేట్ రహదారిని పునరుద్ధరించాలని నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.డివిజన్లోని ముఖ్యనాయకులతో కలిసి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి విన్నవించడంతో ఆయన స్పందించారు.ఈ మేరకు స్పందించిన కార్యాలయం నుంచి రైల్వే అధికారికి విన్నవించారు.ఈ మేరకు తోకల శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సికింద్రాబాద్ లోని రైల్వే నిలయంలో డీజీఎం ఉదయ్ నాథ్ కోట్లను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...సమస్యను వివరిస్తూ గత 3 సంవత్సరాల కింద శివరాంపల్లి రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న రోడ్ మెయింటెనెన్స్ వర్క్ పేరు చెప్పి,క్లోజ్ చేశారని ఇప్పటి వరకు ఓపెన్ చేయలేదన్నారు. రోడ్డుకు అడ్డంగా గోడ నిర్మించారన్నారు.ఈ రోడ్ 40 సంవత్సరాలుగా డివిజన్లోని చాలా కాలనీ వాసులు ఇది ముఖ్యమైన రహదారిగా వాడుతున్నారన్నారు. ఇది అరాంఘర్ రైల్వే అండర్ పాస్ కంటే ముందు నుంచి వాడుతున్న పురాతన రోడ్ అని,ఇది బంద్ చేయడం వల్ల చుట్టూ పక్కల ఉన్న ప్రజలకు చాలా ఇబ్బందులు స్కూల్ కాలేజీలకు వెళ్ళే విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉందని ముఖ్యంగా విద్యార్థుల అత్యవసర సేవలకు రోజువారి రవాణాకు చాలా ముఖ్యమైందని తెలిపారు.గోడ నిర్మించడం కారణంగా మార్గం మూసి వేయబడటం వలన స్థానికులు దాదాపు 5 నుంచి 6 కిలోమీటర్ల వరకు ప్రయాణించాల్సి వస్తుందన్నారు.దీనివల్ల ప్రధానంగా 108 అంబులెన్స్ సేవలు ఆసుపత్రులకు చేరుకోవడంలో గణనీయమైన అసౌకర్యం జాప్యం ఏర్పడిందని తెలిపారు.ఈ మేరకు డీజీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ మేరకు కిందిస్థాయి అధికారులతో పూర్తి సమాచారం తీసుకొని సమస్య తీరే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గోదా పాండుయాదవ్, సీనియర్ నాయకులు సంతూగౌడ్ మధుసూదన్ రెడ్డి,గోపాల్ నాయక్ పలు బస్తీల నుంచి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### దళితుడిపై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి..

డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్




**నిజాంపేట,జూన్17(సూర్యరేఖ)** మండలం బచ్చురాజ్ పల్లికి చెందిన దళితుడు గాజులపల్లి స్వామి తన భూమిలో ట్రాకర్ తో దున్నుతుండగా అడ్డగించి దాడికి పాల్పడిన తిప్పనగుళ్ళకు చెందిన నిందితుడైన సహదేవ్ ను వెంటనే అరెస్టు వేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం దాడికి గురైన బాధితుడు స్వామిని పరామర్శించి వివరాలను డిబిఎఫ్ బృందం తెలుసుకుంది.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ. గ్రామంలోని సర్వే నెంబర్ 163,164 లోని 3.30 ఎకరాల భూమిని తిప్పనగుళ్ళ గ్రామానికి చెందిన బిసి లైన గౌరి రాజయ్య,గౌరి బుచ్చమ్మ,ల వద్ద గత 40 సంవత్స రాల కింద భూమిని కొనుగొలు చెశారన్నారు.నాటి నుండి భూమిని దళితులు సాగు చేసుకుంటూ జీవిస్తున్నారు.దళితులకు ప్రభుత్వం సైతం పట్టా కూడా జారి చెసిందన్నారు.గత సంవత్సరం నుండి సహదెవ్ అడ్డుకుంటు బెదిరింపులకు పాల్పడుతు దాడికి గురి చేస్తున్నాడని అన్నారు.బాధితుల పిర్యాదు మేరకు పోలీసులకు పిర్యాదు చేశారు.ఒక రోజు తర్వాత ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేశారన్నారు.ఈ కేసు పైన తూప్రాన్ డిఎస్పి విచారణ చేసినందున ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులో నిందితులను అరెస్టు చేసి దళితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, గిరిజన నాయకుడువినోద్ నాయక్,స్వామి,బాబు,శీను, తదితరులు పాల్గొన్నారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం..



**ఉప్పల్,జూన్17 (సూర్యరేఖ)** పేద ప్రజలకు కార్పోరేట్ వైద్యం అందించాలన్న దృఢ సంకల్పంతో సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తుందని ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ కి చెందిన ఆలేటి అరుణ,రామ్ రెడ్డికి మంజూరైన రూ.60 వేల సీఎం ఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీనియర్ పిల్లి నాగరాజు,బాషపల్లి నిరంజన్ చారి,ఏమండ్ల రామ్ రెడ్డి,రంగ భాస్కర్ గౌడ్,లింగంపల్లి ప్రభాకర్,మంగ హరిక్రిష్ణ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### న్యాక్ ఆధ్వర్యంలో యువతకు ఉపాధి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం..



**రామాయంపేట,జూన్17(సూర్యారేఖ)** తెలంగాణ ప్రభుత్వం స్థాపించిన ప్రభుత్వ నిర్మాణ రంగ శిక్షణ సంస్థ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ వారిచే 3 నెలల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు న్యాక్ ఇంచార్జ్ రామకృష్ణ చారి తెలిపారు.18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల యువకులు ప్లంబర్ శిక్షణకు (6వ తరగతి నుండి 8 తరగతి) ఎలక్ట్రీషియన్ శిక్షణకు (పదవ తరగతి, ఐటిఐ)ల్యాండ్ సర్వేయర్ శిక్షణకు (ఇంటర్ నుండి డిగ్రీ వరకు అర్హత కలిగి ఉండాలని తెలిపారు.ఈ విద్యార్హతలు గల యువకులు రామాయంపేట ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉన్న న్యాక్ ఆధ్వర్యంలో ఉచిత బోజన వసతితో సహా ప్లంబర్,ఎలక్ట్రిషియన్,ల్యాండ్ సర్వేయర్ కోర్సులలో శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం సర్టిఫికేట్ తో పాటు 100 శాతం ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశం కల్పించబడతాయని పేర్కొన్నారు.ఈ శిక్షణ తరగతులు ఈ నెల 30 నుండి ప్రారంభం అవుతాయని దానికి దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.ఆసక్తిగల యువకులు ఆధార్ కార్డు,విద్యార్హత సర్టిఫికెట్ రేషన్ కార్డు,2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తీసుకొని రావాలని పేర్కొన్నారు.శిక్షణ సమయంలో అభ్యర్థులకు యూనిఫామ్ హెల్మెట్,నోట్ బుక్స్ ఉచితంగా ఇవ్వబడతాయని తెలిపారు.మిగతా వివరాల కోసం సెల్ 9908751654 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

# ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన ప్రజా ప్రతినిధులు






**సమస్యల పరిష్కారంలో స్థానిక ఎమ్మెల్యే విఫలం..**
**మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి..**
**డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్**

**రాజేంద్రనగర్,జూన్17(సూర్యరేఖ)** నియోజకవర్గ ప్రజల్ని,ప్రజా సమస్యల్ని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పట్టించుకోకుండా గాలికి వదిలేసారని మాజీ కౌన్సిలర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ ఘాటు విమర్శలు చేశారుమహాత్మా జ్యోతిరావు పూలే భవనం (ప్రగతిభవన్) లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రధాన సమస్యలపై ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డికి వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ. మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ తరపున కృషి చేస్తామని ఎస్.వెంకటేష్ అన్నారు.అన్ని సమస్యలను పరిష్కరించేందుకు పర్యటనలను నిర్వహిస్తామని వివరించారు.గ్రేటర్ కార్పొరేషన్ లోనే అతిపెద్ద డివిజన్ అయిన మైలార్ దేవ్ పల్లి (59)వ డివిజన్ లో ప్రస్తుత ప్రజా ప్రతినిధులు,అధికారులు ప్రజల సమస్యలు గాలికి వదిలి వారి స్వలాభ పనుల కోసం ప్రజల మౌలిక సదుపాయాలను కల్పించడం లేదన్నారు. డివిజన్పరిధిలో కనీస మౌలిక సదుపాయాల కల్పన కూడా స్థానిక ప్రజాప్రతినిధులు మర్చిపోయారన్నారు. వర్షాకాలంలో పారిశుధ్య




నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఎమ్మెల్యే నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రధానంగా గత ప్రభుత్వంలో అమలు జరిగి మధ్యంతరంగా నిలిచిపోయిన డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాల్ని పూర్తిచేయడం కోసం,అనేక బస్తీలల్లో ప్రధాన రోడ్లకు అడ్డుగా ఉన్న ట్రాన్స్ఫార్మర్స్,విద్యుత్ స్తంభాలు అడ్డదిడ్డంగా ఉన్నవాటిని సరైన స్థలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయడానికి,అలాగే ప్రతీ బస్తీలల్లో చెత్త తొలగింపు పక్రియ,డ్రైనేజ్ వ్యవస్థను కూడా ఆధునీకరించి మూతలు లేని మనువల్స్ ను మరమ్మత్తులు త్వరగా చేపట్టే విధంగా,బస్తీలల్లో మురుగు ప్రవహించకుండా జీహెచ్ఎంసీ అధికారులను అలాగే వాటర్ అండ్ సివరేజ్ బోర్డుకు ఆదేశాలు ఇవ్వాలని కోరామన్నారు.ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించారని పరిష్కారం అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ తో పాటు ఎడ్లపాడు సూర్యం భాస్కర్,అశోక్ కుమార్ మల్లేష్ జి.రాజు ప్రవీణ్,రాము,ఉప్పల్ శ్రీను,భగవాన్ దాస్ సునీల్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సును సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ నగేష్..



**రామాయంపేట,జూన్17(సూర్యరేఖ)**రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామంలో జరుగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సందర్శించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో భూసమస్యలకు సంబంధించి పట్టాదారులతో సంభాషించి అటవీ,రెవెన్యూ సరిహద్దు వివాద కేసుల తొలగింపుకు పరిష్కారం చేస్తామని తెలిపారు.అదేవిధంగా రెవెన్యూ సదస్సులో 159 సర్వే నంబర్ లో రైతులు ఇక్కడ రెవెన్యూ ఫారెస్టుకు సంబంధించిన భూసమస్యలను ఉన్నట్లు పేర్కొన్నారు.ఇందులో భూసమస్యలకు సంబంధించి పేర్లు మార్పు చేర్పులు ఉంటే చేసుకోవచ్చని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రానున్న 45 రోజుల్లో భూసమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు.రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని ఆన్ లైన్ లో జాగ్రత్తగా అప్డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రజనీకుమారి ఆర్ఐ గౌస్ మోయినోద్దీన్,రూరల్ ఆర్ఐ గోపి,మండల రెవెన్యూ అధికారులు,రైతులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు..



**రామాయంపేట,జూన్17 (సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పట్టణంలోని రెండో వార్డు కోమటిపల్లిలో మంగళవారం10 ఇందిరమ్మ ఇండ్లకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌదరి సుప్రభాతరావు,ఏసుగారి రమేష్ రెడ్డి,దేమే యాదగిరి,చిలుక గంగాధర్ అల్లడి వెంకటేష్,చింతల స్వామి,అధికారులు హౌసింగ్ ఏఈ హరిత,రెండో వార్డు అధికారి ఎన్ శ్రీనివాస్,వార్డు ఇందిరమ్మ కమిటీ మెంబర్లు సంఘం నాంపల్లి,నెహ్రు,సౌమ్య,రొయ్యల యాదగిరి,మున్సిపల్ వార్డు అధికారులు శరత్ వెంకటస్వామి,ఎల్లయ్య,శ్రీకాంత్ ఇందిరమ్మ లబ్ధిదారులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం..

**పార్టీ పదవులకు ఔత్సాహికుల నుంచి దరఖాస్తుల స్వీకరణ..**



**ఉప్పల్,జూన్17(సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఈ నెల18వ తేదీ బుధవారం సాయంత్రం 5 గంటలకు ఉప్పల్ భగవత్ లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.సమావేశంలో డివిజన్ కమిటీల ఏర్పాటుకు ఆయా డివిజన్ల వారీగా ఉన్న వివిధ రకాల పార్టీ పదవులకు ఔత్సాహికుల నుంచి దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశానికి ముఖ్యఅతిథులుగా నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు పారిజాత నరసింహారెడ్డి దుర్గం భాస్కర్,సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,లు జిల్లా అధ్యక్షులు హాజరవుతారని తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# ముష్కిన్ చెరువు కుచించుకుపోకుండా చర్యలు తీసుకోవాలి





**మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ**

**రాజేంద్రనగర్,జూన్17(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటి పుప్పాలగూడ పరిధిలో ముష్కిన్ చెరువు కుచించుకుపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ అన్నారు. రోజురోజుకు చెరువు కుచించుకుపోతుందని వ్యాఖ్యానించారు. హైడ్రా హెచ్ఎండిఏ వారు చేపట్టిన ముష్కిన్ చెరువు అభివృద్ధి పనులను మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముష్కిన్ చెరువు ఒకప్పుడు సర్వే నెంబర్ 376,255,257,258,259,260ల ప్రకారం 52 ఎకరాలు ఉండాల్సిన చెరువు అన్యక్రాంత మై 12 ఎకరాలకు కుచించుకుపోయిందని స్థానికులు వివరించారు. ఈ విషయమై మూడు నెలల క్రితం పర్యటించినప్పుడు చెరువును కాపాడాలని,దీన్ని అభివృద్ధి చేసి ప్రజలకు పర్యాటక ప్రాంతంగా అందుబాటులోకి తీసుకురావాలని కోరామన్నారు. ప్రస్తుతం సర్వే నెంబర్ 259లో చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ బండు నిర్మించి అభివృద్ధి చేస్తున్నారని,ఈ బండ్ కడుతున్న కారణంగా సహజ నీటి ప్రవాహానికి అడ్డుకట్టగా మారే ప్రమాదం ఉందన్నారు.ఈ బండ్ ఆనుకొని వర్షపు నీరు పారడానికి కాలువ తవ్వుతున్న దృశ్యాలు కనపడ్డాయన్నారు.ఈ కాలువ ద్వారా వర్షపునీరు కన్నా రాబోయే కాలంలో ఆ పక్కనే చిన్న మురికి కాలువ ద్వారా ప్రవహిస్తున్న మురుగు నీరు పొంగి ఈ కాలువలో ప్రవేశించి రాబోయే కాలం ముష్కిన్ చెరువు మొత్తం మురుగు నీరు నిండే అవకాశం ఉందన్నారు.చుట్టు పక్కల నుంచి ప్రవహించే మురుగు నీరుకు సరియైన వ్యవస్థ నిర్మించకుండా వదిలేస్తే ఆ మురుగు నీరు మొత్తం ముష్టి చెరువును ముంచెత్తే అవకాశం ఉందన్నారు. చుట్టుపక్కల తుమ్మ చెట్లు పెరిగిన కారణంగా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపుతున్నారని,వారిని నివారించడానికి వెళ్ళినప్పుడు వారు స్థానికుల మీద,ఇప్పుడు అభివృద్ధి పనులు చూస్తున్న సూపర్వైజర్ల మీద దాడి చేయబోయినట్టు తెలిసిందన్నారు.గతంలో సైతం ఈ అసాంఘిక కార్యక్రమాల గురించి అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రం గురించి అధికారులు దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఏ రకమైన చర్యలు చేపట్టకపోవడం,అసాంఘిక కార్యక్రమాలకు ప్రోత్సాహాన్ని ఇచ్చినట్టు ఉందన్నారు.హాల్ మార్క్ విసినియా అపార్ట్మెంట్స్ ఎదురు గుండా ఉన్న రెడీమిక్స్ ప్లాంట్ ను హైకోర్టు మూసి వేయమని ఒక నెలన్నర క్రితం తీర్పు ఇచ్చినప్పటికీ ఆ రెడీమిక్స్ ప్లాంట్ ముందు ఉన్న రోడ్డును వారు ధ్వంసం చేసిన దానికి వారిపై మణికొండ మున్సిపాలిటీ వారు ఏ రకమైన చర్యలు చేపట్టకపోవడం,ఆ రోడ్డును పునర్నిర్మించకపోవడం వారి పరిపాలన తీరును తెలియజేస్తుందన్నారు.కాబట్టి అధికారులు తక్షణమే స్పందించి ఈ ప్రాంతంలో ఉన్న మురుగునీటి వ్యవస్థ,అసాంఘిక కార్యక్రమాలకు చెక్ పెట్టడం,రోడ్డును పునర్నిర్మించాలన్నారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్,అందే లక్ష్మణ్ రావు,గోరుకంటి విఠల్ సంగం శ్రీకాంత్,బొడ్డు శ్రీధర్,షేక్ ఆరీఫ్,యాలాల కిరణ్,జై రామ్,సుమనళిని బాబురావు,కందాడ ప్రవీణ్ కుమార్,చెరుకూరి బాలాజీ,రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన





**ట్రాఫిక్ భద్రత వారియర్స్ గా యువ పౌరులు..**
**ఎస్ఐ రాజశేఖర్**

**మందమర్రి,జూన్17(సూర్యరేఖ)** ట్రాఫిక్ నియమాలపై విద్యార్థుల్లో చిన్నప్పటి నుండే అవగాహన పెంపొందిస్తే,రాబోయే రోజుల్లో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చి దిద్దవచ్చు అనే ఉద్దేశంతో పాఠశాల యువ పౌరుల కోసం రోడ్డు భద్రత అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మంగళవారం స్థానిక సింగరేణి పాఠశాల ముందర గల చౌరస్తాలో సింగరేణి పాఠశాల విద్యార్థులకు ఇప్పుడు సరైన అవగాహన కల్పిస్తే రేపటి సమాజం మరింత భద్రమవుతుందనే ఉద్దేశంతో ట్రాఫిక్ నియమాలు చట్టాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు సురక్షిత ప్రయాణ పద్ధతులు,రోడ్డు పై ఎలా సురక్షితంగా నడవాలి రోడ్డు దాటేటపుడు పాటించవలసిన నియమాలు సైకిల్ నడిపేటప్పుడు,కుటుంబ సభ్యులతో కారు బస్సుల్లో ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు హెల్మెట్ సీటుబెల్ట్ వాడకం వల్ల ప్రాముఖ్యత,రోడ్లపై మొబైల్ వాడకం వల్ల జరిగే ప్రమాదాలు,రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యల పట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ...చిన్నారుల్లో రోడ్డు నియమాల పట్ల చైతన్యం పెంపొందించడం, విద్యార్థులపై జరిగే రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించడం విద్యార్థులను వారి ఇంట్లో,సమాజంలో "ట్రాఫిక్ భద్రత వారియర్స్ గా "మారేందుకు ప్రోత్సహించడం పోలీసు విద్యార్థుల మధ్య స్నేహపూరిత సంబంధాన్ని ఏర్పరచడం వంటివి ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో ప్రతి నాలుగు నిమిషాలకు ఒక యాక్సిడెంట్ సంభవిస్తుందని ఈ ప్రమాదాల ద్వారా చాలా మంది చనిపోవడం జరుగుతుందని,ఈ ప్రమాదాలను నివారించడానికి విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు.ఈ కార్యక్రమాల ద్వారా నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు ఇంటి దగ్గర ఉన్న చుట్టుపక్కల వారికి వివరించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి వారియర్స్ గా పని చేయాలని కోరారు.ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వాహనదారుల ను గుర్తించి,వారికి బహుమతిగా విద్యార్థుల చేత మామిడి పండ్లు ఇప్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లేష్ సింగరేణి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో జరుగు జగదాంబిక అమ్మవారికి తొలి బోనాలు ఘనంగా జరుపుకుందాం




**నాంపల్లి,జూన్17(సూర్యరేఖ)**ఆషాఢ బోనాల సందర్భంగా చారిత్రక గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబిక అమ్మవారికి తొలి బోనాలు అర్పించేందుకు సన్నాహక సమావేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి హైదరాబాద్ ఇంచార్జ్ పొన్నం ప్రభాకర్,నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్,డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు ఈ సందర్భముగా గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబిక అమ్మవారికి తొలి బోనాలు అర్పించేందుకు ఏర్పాట్లపై సమీక్ష సమావేశములో వివిధ విభాగాల అధికారులకు పలు సూచనలు చేస్తూ తొలి బోనాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చెయ్యాలన్నారు.ఈ ప్రత్యేక సమావేశంలో వివిధ విభాగాల ఉన్నత అధికారులు గోల్కొండ నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మైబాత్ గ్రామంలో వెంకట రమణ ముదిరాజ్ అంత్యక్రియలకు భారీగా హాజరైన జనం



**అందోల్,జూన్17(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మైబత్పూర్ గ్రామ రాయికోడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ లక్ష్మి ముదిరాజ్ దంపతుల ఏకైక కుమారుడు వెంకట రమణ అంత్యక్రియలు ముగిశాయి.ఈ కార్యక్రమంలో భారీగా కుల బంధువులు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అభిమానులు డీసీసీబీ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్,మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య,తాజా మాజీ యూత్ అధ్యక్షులు ప్రభాకర్ ఇందూర్ సొసైటీ డైరెక్టర్ బేగరి వీరేశం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఫిక్,సిరూర్ గ్రామ బిఆర్యస్ పార్టీ అధ్యక్షులు అశోక్ ముదిరాజ్,రాయికోడ్ మండలం ముదిరాజ్ అధ్యక్షులు తమ్మాలి రాజు జంగి మాజీ సర్పంచ్ నవీన్ ముదిరాజ్,మిత్రులు జహీర్,కాపు విట్టల్ రెడ్డి,దత్తు,తులజయ్య,లక్ష్మణ్,రాయికోడ్ రాజు జంగి,బిఆర్యస్ నాయకులు శ్రీకాంత్ ఇటికెపల్లి మాజీ ఎంపీటీసీ పండరి,వివిధ గ్రామ మాజీ ఎంపీటీసీలు సర్పంచులు,వివిధ పార్టీల నాయకులు ఆర్యల్ఆర్ కాలేజీ యాజమాన్యం వారి తోటి అవిద్యార్థులు వివిధ గ్రామాల మిత్రులు అభిమానులు హాజరై కృష్ణ,లక్ష్మి కుటుంబానికి ఆ దేవుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని వారికీ కొండంత అండగా ఉండాలని భక్తి పాటలతో భజన కార్యక్రమంతో భారీ ఊరేగింపుగా బయలుదేరి కన్నీటి తో కఠోరమైన దుఃఖంతో అంత్యక్రియలకు హాజరైన ప్రతి ఒక్కరు కన్నీరు పెట్టుకొని వారి కుటుంబానికి ఓదార్చి కననం చేయటం జరిగింది.ఒక్కగానొక్క కుమారుణ్ణి కోల్పోవటంతో వచ్చిన ప్రతి ఒక్కరు కన్నీరు పెట్టుకొని అంతిమ వీడ్కోలు పలికారు.

## ఘనంగా సింగరేణి పాఠశాల స్వర్ణోత్సవాల థీమ్ సాంగ్ ఆవిష్కరణ




**మందమర్రి,జూన్17(సూర్య రేఖ)** కళ్యాణిఖని సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాల 50 సంవత్సరాల సేవా పథకంను పురస్కరించుకొని నిర్వహిస్తున్న స్వర్ణోత్సవాల్లో భాగంగా సింగరేణి పాఠశాలల విలువలు విద్యా విధానం,సేవా గమనాన్ని ప్రతిబింబించే సందేశాన్ని విద్యార్థులకు అందించే విధంగా రూపొందించిన థీమ్ సాంగ్ ను అత్యంత వైభవంగా ఆవిష్కరించారు.మంగళవారం మందమర్రి ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ హాజరై సింగరేణి విద్యా సంస్థలను ప్రతిబింబించే విద్యార్థుల ఉత్సాహాన్ని ప్రతిఫలించే ఈ థీమ్ సాంగ్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్,జాయింట్ సెక్రటరీ కే సునీల్ కుమార్,పాఠశాల కరస్పాండెంట్ ఎస్ శ్యాంసుందర్ ప్రధానోపాధ్యాయులు జె పురుషోత్తం తదితర అధ్యాపక సిబ్బంది,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో 25 కిలోల నకిలీ విత్తనాలు సీజ్



**బెల్లంపల్లి,జూన్17(సూర్య రేఖ)**ఆకెనపల్లి గ్రామపంచాయతీ బుచ్చయ్యపల్లి గ్రామ శివారులో 25 కిలోల నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్నట్లు తాళ్లగురజాల ఎస్ఐ రమేశ్ తెలిపారు.ముందస్తు సమాచారం మేరకు మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ కుమార్తో కలిసి తనిఖీలు చేయగా వెంకట నారాయణ అనే రైతు వద్ద 25 కిలోల నకిలీ విత్తనాలు పట్టుకున్నామన్నారు.అతడిపై కేసు నమోదు చేసి విత్తానాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మిన వెంటనే తమకు తెలియజేయాలని నకిలీ తెనాలి వాడడం వల్ల భూసారం తగ్గి దిగుబడి తగ్గుతుందని,చర్మ వ్యాధులు కూడా వస్తాయని,అందుకే నకిలీ విత్తనాల విషయంలో రైతులు జాగ్రత్త వహించాలని,లైసెన్స్ ఉన్న దుకాణాలలో మాత్రమే విత్తనాలు కొనాలని,ఈ సందర్భంగా సిఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టాలి..

**విద్యా సంస్థల్లో స్టేషనరీ అమ్మకాలపై చర్యలు తీసుకోవాలి..**
**రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి**



**రాజేంద్రనగర్,జూన్17 (సూర్యరేఖ)**విద్యను వ్యాపారంగా మలిచి అనేక ప్రైవేటు విద్యాసంస్థలు దోపిడీకి పాల్పడుతున్నాయని,ఈ విధానంపై ప్రభుత్వం చర్యలు తీసుకునేంత వరకు పోరాడుతామని రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ త్వరలోనే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ మేరకు మంగళవారం రాజేంద్రనగర్ డివిజన్ ఉప్పర్ పల్లిలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోరెడ్డి ధర్మారెడ్డి మాట్లాడారు..విద్యా సంవత్సరం పునః ప్రారంభమైనందున ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి తక్షణమే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం విద్యార్థులకు అందజేయాలన్నారు. కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీని అరికట్టాలని,విద్యా సంస్థల్లో స్టేషనరీ అమ్మకాలపై చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారులను కోరారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో విచ్చలవిడిగా వెలసిన కార్పొరేట్,ప్రైవేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులును వసూలు చేస్తున్నారని విద్యా హక్కు చట్టం నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పోరెడ్డి ధర్మారెడ్డి డిమాండ్ చేశారు.ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులను తల్లిదండ్రులను ఫీజుల పేరిట దోపిడీకి గురిచేస్తున్నాయని మండిపడ్డారు. అధిక ఫీజులు వసూలు చేయడమే కాక విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ మొత్తం తమ వద్దే కొనుగోలు చేయాలని షరతులు పెడుతున్నారని,వాటిని తమ ఇష్టానుసారంగా అధిక రేట్లకు అమ్ముతున్నారని, తక్షణమే ఈ అమ్మకాలపై విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం విద్యను వ్యాపారంగా చేసే వ్యవస్థపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉందన్నారు.అధికారులు స్పందించి చర్యలు చేపట్టకపోతే ప్రత్యక్ష ఆందోళనలకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు.

# ఏఐటీయూసీ సంఘాన్ని విమర్శించడం తగదు

**ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ**




**మందమర్రి,జూన్17(సూర్యరేఖ)** సోషల్ మీడియాలో మాత్రమే పబ్లిసిటీ చేసుకునే ఐఎన్టీయూసీ నాయకులు కార్మికుల హక్కుల సాధనకై నిరంతరాయంగా ఉద్యమిస్తున్న ఏఐటీయూసీ యునియన్ ను విమర్శించడం మానుకుని కార్మికుల సమస్యల సాధనపై దృష్టి సారించాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ అన్నారు.మంగళవారం ఏరియా వర్క్ షాప్ లో నిర్వహించిన ద్వారా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. అనవసరంగా ఏఐటియుసి సంఘాన్ని విమర్శిస్తే అభాసుపాలు కావడం తప్ప మీరు సాధించేది ఏమీ లేదని హితవు పలికారు.ఒకవేళ మీరు చిత్తశుద్ధిని నిరూపించుకోవాలనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణికి బకాయి పడ్డ సుమారు 45 వేల కోట్లను సంస్థకు ఇప్పించాలని డిమాండ్ చేశారు.గనులు కార్మిక ఉపాధి శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొట్టమొదటిసారి ఏరియాకు వచ్చిన మంత్రి వివేక్ వెంకటస్వామిని ఏఐటియూసి రాష్ట్ర అధ్యక్షుడు,శాశ్వత సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి కార్మికుల చిరకాల స్వప్నమైన సొంత ఇంటి కల,పేర్క్ పైన ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారని,దీనిని జీర్ణించుకోలేని ఐఎన్టియుసి నాయకులు తమ ఉనికి చాటుకోవడం కోసం ఏఐటియూసిపై బురద జల్లుతున్నారని ఆయన మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్,బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్,వర్క్ షాప్ ఫిట్ కార్యదర్శి ప్రభాకర్ శర్మ,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ముల్కలపల్లి వెంకటేశ్వర్లు తోట వెంకటస్వామి ఏరియా నాయకులు సోమిశెట్టి రాజేషం,ఎగ్గేటి రాజేశ్వర్ రావ్,పెద్దపల్లి బాణయ్య, టేకుమట్ల తిరుపతి,పిట్ సెక్రటరీలు గాండ్ల సంపత్,మర్రి కుమార్,కే ఓదేలు,కలువల శ్రీనివాస్,పారుపెల్లి రాజేశం కన్నం వేణు,వర్క్ షాప్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు రాజేంద్రనగర్,గగన్ పహాడ్,కిస్మత్ పూర్, షాపూర్,లలో విద్యుత్ సరఫరా అంతరాయం..



**రాజేంద్రనగర్/బండ్లగూడ/కిస్మత్పూర్,జూన్ 17** రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు.ఈ సెక్షన్ పరిధిలోని ఐసిఎం విద్యుత్ ఫీడర్ పరిధిలో బుధవారం మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం 5:30 వరకు రాజేంద్రనగర్ ప్రధాన రహదారి,సహకార నిర్మాణ సంస్థ(ఐసిఎం) కార్యాలయాలు,రాజేంద్రనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు ప్రధాన రహదారి, బుద్వేల్ పరిసర ప్రాంతాలల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇంజనీర్ పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఎంత రాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**గగన్ పహాడ్ లో..**

గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు.ఈ సెక్షన్ పరిధిలోని త్రిషాల విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన త్రిశల విల్లాస్,అపర్ణ త్రిలోక్ లలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు,పద్మశాలిపురం విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన పద్మశాలిపురం, ఆప్కోకాలనీ,మధుబన్ కాలనీ,టిఎన్జీవోస్ కాలనీ ప్రాంతాలలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**కిస్మత్ పూర్ లో..**

కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో బుధవారం మధ్యాహ్నం రెండున్నర నుండి మూడు గంటల వరకు రాక్ చర్చ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీసాయికాలనీ,ప్రభుత్వ పాఠశాల, రాఘవేంద్ర కాలనీ,ఫైన్ ఆర్ట్స్ కాలనీ,ఎన్నారై టౌన్షిప్, రాధా రియాలిటీ,వివేకానందకాలనీ,యాదాద్రికాలనీ, ఓంనగర్ కాలనీ,ఎస్ఎంఎంక్లేవ్ 1,2,సిఎల్ విల్లాస్, పూజా విల్లాస్,రాక్ చర్చ్,కీర్తి విల్లాస్,కిస్మత్పూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి మూడు గంటల వరకు కిస్మత్పూర్ విలేజ్, రాఘవేంద్రకాలనీ,శివసాయికాలనీ,బాబమ్మకాలనీ, మైత్రికాలనీ,వినాయక నగర్,మారుతికాలనీ,ఎస్సీ బస్తి,శ్రీకృష్ణకాలనీ విల్లాగ్రీన్,ఆద్య విల్లాస్,ఓనేఎక్స్ విల్లాస్,గృహశిల్పి,గిరిదారిఅపార్ట్మెంట్,హనుమాన్ టెంపుల్,ఎల్వి ప్రసాద్ విద్యుత్ లీడర్ పరిధిలో నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కేటిటికాలనీ, శ్రీబాలాజీ ఎంక్లేవ్,రాజా క్షేత్ర,గిరిదారి,గిరిదారి విస్టా, దర్గా కలిస్తాన్,ఎల్వి ప్రసాద్,కీర్త విల్లాస్,నమః మ్యాప్ ఫర్ కన్స్ట్రక్షన్ 80 యార్డ్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ.మల్లేష్ రాజ్ తెలిపారు.

**హిమాయత్ సాగర్ లో..**

హిమాయత్సాగర్ సెక్షన్లో విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించటానికి,ఇతర నిర్వహణ పనుల కోసం ఇబ్రహీంబాగ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో మిలిటరీ విద్యుత్ ఫీడర్ పరిధిలో బుధవారం ఉదయం 09:30 గంటల నుండి 12:30 గంటల వరకు పిఅండ్ టి కాలనీలో భాగం ఏ,బి,సి,డి ప్రత్యేక బ్లాక్‌లు,విశ్వాస్ నగర్,మాపుల్ టౌన్,పెద్ద మంగళారం విద్యుత్ ఫీడర్ పరిధిలో
09:30 గంటల నుండి 11:30 గంటల వరకు హీరాకాలనీ,సన్ సిటీ మెయిన్ రోడ్,సిఆర్ కన్వెన్షన్, భాగ్యనగర్ ఓల్డ్ కాలనీ,కపిల్ నగర్ ప్రాంతాలు,పి అండ్ టీకాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 14:30 గంటల నుండి 17:30 గంటల వరకు పి అండ్ టికాలనీ ఎ,బి,సి,డి,స్పెషల్ బ్లాక్స్, కీర్తి రిచ్‌మండ్ విల్లాస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు.

**షాపూర్ సెక్షన్ లో..**

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం బుధవారం ఉదయం 10.00 గంటల నుండి 13.00 గంటల వరకు శంకరాపురం,జిమ్స్ విద్యుత్ ఫీడర్ల,శంకరాపురం విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2.00 నుండి 5.00 వరకు ఉదయం ఉదయం తొండు పల్లి ఇందిరమ్మ కాలనీ,భగీరథ కాలనీ,సుబహాసన గ్రీన్,ఓంకార్ క్యారియర్స్,కనక్ ఫ్యాక్టరీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల అంతర్యామంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు.విద్యుత్ వినియోగదారులు అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయా సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు కోరారు.

# సొంత సామాజిక వర్గంలో అసంతృప్తులు

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మీద ఆ సామాజికవర్గం అలకబూనిందా? ఎప్పుడూ పైచేయిగా ఉండే?. మమ్మల్ని ఇప్పుడు పట్టించుకోవడం లేదంటూ నారాజ్ అవుతున్నారా? ఇటీవల జరిగిన పరిణామాలను ఆ కుల పెద్దలు అస్సలు జీర్ణించుకోలేకపోతున్నారా?అధికార పార్టీ మీద కోపంగా ఉన్న ఆ సామాజికవర్గం ఏది ఎక్కడ తేడా కొట్టింది? తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అంటేనే. రెడ్ల పార్టీ అని ఓ ముద్ర ఉంది. రాజకీయ వర్గాల్లో కూడా ఇదే విస్తృతాభిప్రాయం. లెక్కల ప్రకారం చూసుకున్నా కూడా ఆ సామాజిక వర్గం ఓటు బ్యాంక్ ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీకే అండగా ఉంటుంది. అలాగే. పార్టీలో కూడా రెడ్డి నాయకులదే పైచేయిగా నడుస్తూ ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అయినా విభజన తర్వాత తెలంగాణలో అయినా ఇది అనాదిగా వస్తున్నదే. తెలంగాణలో కూడా ఇప్పటిదాకా జరిగిన అన్ని పరిణామాల్లో రెడ్డి నేతలదే పైచేయి అయిందిగానీ ఇటీవల జరుగుతున్న పరిణామాలతో ఆ సామాజికవర్గానికి ప్రాధాన్యత తగ్గుతోందా అన్న అనుమా నాలు వస్తున్నాయట. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసిన తర్వాత సామాజిక న్యాయానికి కట్టుబడి ఉండాలన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాటా ఇవ్వాలని డిసైడ్ అయినట్టు చెప్పుకుంటున్నారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో కూడా మాల, మాదిగ, బీసీ సామాజిక వర్గాలకు పెద్దపీట వేసింది ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఏ పదవుల భర్తీ అయినా అందులో కచ్చితంగా రెడ్డి సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఉండేది. కానీ తాజాగా జరిగిన మంత్రివర్గ విస్తరణలో రెడ్లకు చోటు లేకుండా పోయింది. దీంతో ఆ సామాజికవర్గం అసంతృప్తిగా ఉన్నట్టు తెలుస్తోంది. పైగా ఆశావహుల్లో రెడ్డి నాయకులే ఎక్కువగా ఉండటంతో అసంతృప్త స్థాయి కూడా ఎక్కువగా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇది రోజురోజుకూ పెరిగిపోతున్న క్రమంలో మరో కొత్త వాదన వినిపిస్తోంది పార్టీ వర్గాల్లో. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత జరిగే విస్తరణలో రెడ్లకు ప్రాధాన్యత దక్కే అవకాశం ఉందని అంటున్నారు.ఇటీవల కాంగ్రెస్ పార్టీలో పదవుల భర్తీ కూడా జరిగింది. ఉపాధ్యక్షులు, పార్టీ ప్రధాన కార్యదర్శి పదవుల భర్తీలో కూడా జనాభఆ ప్రాతిపదికన తీసుకున్నారు. ఇందులో 68 శాతం బీసీ, ఎస్సీ, మైనార్టీలకు కేటాయించారు. అంతవరకు బాగానే ఉందిగానీ అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు కొందరు పార్టీ నాయకులు. సామాజిక న్యాయం చేయాలన్న ఆలోచన మంచిదే గానీ పార్టీకి వెన్నెముకగా ఉన్న సామాజిక వర్గాలను దూరం చేసుకోవడం కూడా మంచిది కాదంటూ సలహాలిస్తున్నారట. అటు సోషల్ జస్టిస్ పేరుతో కనీసం ప్రభుత్వం కానీ? పార్టీ నాయకత్వం గానీ జనంలోకి వెళ్లి చర్చించే ప్రయత్నం చేయడం లేదు. తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం పనులు చేసుకుంటూ పోతోందిగానీ ఆ విషయాన్ని ఆయా వర్గాలకు చేర్చాల్సిన పార్టీ మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి కార్యాచరణ తీసుకోలేదు. దీంతో కొత్తగా అమలు చేస్తున్న సామాజిక న్యాయం కారణంగా ఏయే వర్గాలు ఎంత బెనిఫిట్ అవుతాయన్న వివరాలు కనీసం ఆ కులాలకు కూడా చేరడం లేదు. ఇలాంటి వాటిని పూర్తిస్థాయిలో చెప్పుకోగలిగి నప్పుడే ఇటు పార్టీకి, అటు ప్రభుత్వానికి ఉపయోగం అన్నది నేతల అభిప్రాయం. కానీ అంతా అలా మాట్లాడుకునే వాళ్ళేగానీ క్షేత్ర స్థాయిలో చెప్పే ప్రయత్నం మాత్రం ఎవ్వరూ చేయడం లేదన్న అసంతృప్తి పెరుగుతోంది. పార్టీకి వెన్నంటి ఉన్న సామాజిక వర్గాలకు దగ్గరవడం ఒక ఎత్తయితే మారు తున్న పరిస్థితుల్లో అనుసరించే వ్యూహాలను జనంలోకి విస్తృ తంగా తీసుకుపోవడం మరో ఎత్తు. కానీ? ఆ పని మాత్రం జరగడం లేదని చెప్పుకుంటున్నారు. పార్టీ నాయకత్వం ఆ దిశగా ఆలోచిస్తేనే ఉపయోగం అన్న అభిప్రాయం బలపడుతోంది.

## ఉద్యోగ విరమణ కార్యక్రమము



**ముస్తాబాద్,జూన్17(సూర్యరేఖ):** గత కొన్ని సంవత్సరాలుగా కొండాపూర్ గ్రామంలో విద్య బోధనలు అందించిన మ్యాథ్స్ గురువు అయిన రాధాకృష్ణ మంగళవారం తన పదవికి విరమణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చిన్న తనములోనే అమ్మ,నాన్న లేని సమయములో చాలా కష్టపడి,టీచర్ గా ఎదిగాను,నేను ఎదిగాను,నా ఇంకో రెండు తరాలకు ఆదర్శంగా నిలిచే వ్యక్తి నీ అయ్యాను అంటే కేవలం అది విద్య వల్లనే,నేను చాలా కష్టపడి చదువుకొని ఈ స్థాయిలో ఉన్నా కాబట్టే,నాకు ఈ విలువ,లేదంటే నన్ను ఎవరు పట్టించుకోలేరు,అని ఈ సందర్భంగా తెలిపారు.

## ఆస్తి పన్నుల భువన్ సర్వేకు సహకరించండి

**మున్సిపల్ కమిషనర్**

**మందమర్రి,జూన్17(సూర్యరేఖ)**మందమర్రి పట్టణ పరిధిలోని ఆస్తుల వివరాలను కచ్చితత్వంగా నమోదు చేసేందుకు ప్రవేశపెట్టిన ఆస్తి పన్నుల భువన్ సర్వే ఈ నెల 18 నుండి ఆగస్టు 1 వ తారీఖు వరకు నిర్వహించడం జరుగుతుందని పురపాలక సంఘం కమిషనర్ తుంగపిండి రాజలింగు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.సర్వేలో భాగంగా ఉపగ్రహ ఆధారిత ఫోటోలు తీయడంతో పాటు ఆస్తి పన్నుకు సంబంధించి క్షేత్రస్థాయిలో సిబ్బంది పర్యటించి వివరాలను ప్రత్యేక యాప్ లో నమోదు చేస్తారని తెలిపారు.సర్వే కొరకు మీ వద్దకు వస్తున్నటువంటి వార్డు అధికారులకు,బిల్ కలెక్టర్లకు ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే వ్యాపార వాణిజ్య సముదాయముల నిర్వహణ ధారులు మీ షాపుల ట్రేడ్ లైసెన్సులు తనిఖీ చేస్తారని,అవి లేని పక్షంలో షాపులను తెలంగాణ పురపాలక చట్టం 2019 ప్రకారం సీజ్ చేయడం జరుగుతుందని కమీషనర్ తెలిపారు.

## రైతు భరోసా అర్హతకై వివరాలు నమోదు చేసుకోండి..

**మందమర్రి,జూన్17(సూర్యరేఖ)**పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధుల విడుదల చేస్తున్న నేపథ్యంలో గత యాసంగి నుండి ఇప్పటివరకు నూతనంగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు ఇదివరకే పట్టాదారు పాస్ పుస్తకాలు పొంది రైతు భరోసాలో నమోదు కానీ రైతులు,బ్యాంక్ ఖాతా వివరాలు తప్పుగా నమోదు అయిన రైతులు ఈ నెల 20 వ తారీకు లోపు పట్టాదార్ పాస్ బుక్,ఆధార్ కార్డ్ బ్యాంక్ ఖాతా బుక్ జిరాక్స్,లతో పాటు ఫోన్ నెంబర్ జత పరచి మండలంలోని సండ్రోన్ పల్లి రైతు వేదికలో దరఖాస్తు చేసుకోవాలని విస్తరణ అధికారి ముత్యం తిరుపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ట్రాక్టర్‌పై విన్యాసాలు.. హడలేత్తిన వాహనదారులు కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు

**గద్వాల :** ట్రాక్టర్ పై ఓ యువకుడు సినిమా స్టైల్ లో స్టంట్ చేసాడు. దాంతో రహదారిపై వెళ్తున్న వాహనదారులు హడలిపోయారు. జాతీయ రహదారి 44 పై విన్యాసాలు చేస్తూ అందరిని హడలెత్తించి భయభ్రాంతులకు గురి చేశాడు.జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు నుండి ఉండవల్లి మండల పరిధిలోని జాతీయ రహదారిపై యువకుడు ట్రాక్టర్ పై సాఫీగా పడుకొని డ్రైవింగ్ చేసుకుంటూ పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు.జాతీయ రహదారిపై వందల వాహనాలు హై స్పీడ్ తో పరుగులు పెడుతూ ఉంటాయి.. ఈ క్రమంలో ఈ యువకుడు ట్రాక్టర్ పై సాఫీగా పడుకొని డ్రైవింగ్ చేయడంతో పలువురు విడిని సెల్ఫోన్లో చిత్రీకరించారు.జాతీయ రహదారిపై ప్రతిరోజు ఏదో ఒక చోట యాక్సిడెంట్లు జరుగుతూ ఉంటాయి. ఇలాంటి యువకులు చేసే స్టంట్ల వల్ల పలువురు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు.ఈ ట్రాక్టర్ సంబంధించిన యువకుడు ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామం చెందిన వ్యక్తి...ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు సీరియస్ గా తీసుకొని ఆ వ్యక్తిని వెను వెంటనే మానవపాడు స్టేషన్ కు పట్టుకొచ్చారు.పుల్లూరు గ్రామానికి చెందిన రామకృష్ణగా గుర్తించారు..ట్రాక్టర్ ఓనర్ ను ట్రాక్టర్ డ్రైవింగ్ చేసిన రామకృష్ణను మానవపాడు ఎస్ఐ చంద్రకాంత్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి మందలిస్తూ కౌన్సిలింగ్ ఇచ్చారు.తాను ఎప్పుడు భవిష్యత్తులో ట్రాక్టర్ ను నడపబోనని పోలీసులకు చెప్పాడు.ఈ సందర్భంగా మానవపాడ్ ఎస్సై చంద్రకాంత్ మాట్లాడుతూ? యూట్యూబ్ రిల్స్ కోసం ఎవరైనా సరే రోడ్లమీద బైక్ మీద గాని,ట్రాక్టర్ మీద గాని, కార్లపై గాని విన్యాసాలు చేస్తే చట్టవరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ఏదైనా సరే ఇలాంటి సస్టంట్లు చేస్తే కఠినమైన చర్యలతో పాటు జైలుకు తరలిస్తామని హెచ్చరించారు..

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఫెయిలయ్యి ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్య

**మంచిర్యాల :** ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఫెయిలయ్యి ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ లోని జయశంకర్ కాలనీకి చెందిన అక్షయ్ అనే విద్యార్థి ఇంటర్ సెకండ్ ఇయర్ గణితం సప్లిమెంటరీ పరీక్షలో ఫెయిల్ అయ్యాడు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం దాస్ తండాకు చెందిన గుగులోత్ హారిక (17) ఇంటర్ మొదటి సంవత్సరంలో బాటనీ పరీక్ష ఫెయిల్ అయ్యి సప్లిమెంటరీ రాయగా అందులోనూ ఫెయిల్ అయింది. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మహబత్ పూర్ గ్రామానికి చెందిన వెంకటరమణ (18) కుడా ఇంటర్ సెకండ్ ఇయర్ సప్లిమెంటరీ పరీక్షలు రాసి అందులో ఒక్క సబ్జెక్టు ఫెయిల్ అయ్యాడు. ముగ్గురూ మనస్తాపంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు.

## కొండాపూర్ మల్టీ లెవల్ ఫ్లై ఓవర్‌ను పరిశీలించిన జీహెచ్ఎంసి కమిషనర్

**హైదరాబాద్ :** గచ్చిబౌలి ఓఆర్ఆర్ నుంచి టూ కొండాపూర్ మల్టీ లెవల్ ఫ్లైఓవర్ త్వరలో అందుబాటులోకి రానుంది. ఆ పనులను జీహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ మంగళవారం పరిశీలించారు. త్వరలో ఈ ఫ్లైఓవర్ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. జీహెచ్ఎంసి 178 కోట్ల రూపాయలతో ఫ్లైఓవర్ నిర్మాణం చేసింది.1.2 కిలోమీటర్ల పొడవు.24 మీటర్ల వెడల్పు.ఆరు లేన్ల తో ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. ఇప్పటికే గచ్చిబౌలి ప్రాంతం లో ఉన్న రెండు ఫ్లైఓవర్లపై నిర్మించిన థర్డ్ లెవెల్ ఫ్లైఓవర్ ఇది. ఓఆర్ఆర్ నుండి కొండాపూర్, హఫీజ్ పేట్ మార్గాల్లో వెళ్లే వాహనాలకు రాకపోకలు ఈజీ కానున్నాయి. ఫ్లైఓవర్ ద్వారా హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కు కనెక్టివిటీ మెరుగయింది.

# ఆకట్టుకుంటున్న 'భూ అంటూ భూతం'



నితిన్ హీరోగా నటించిన తాజా చిత్రం 'తమ్ముడు'. శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న "తమ్ముడు" సినిమా వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'భూ అంటూ భూతం..' రిలీజ్ చేశారు. మేనకోడలు బేబి దిత్యకు మేనమామ నితిన్ ధైర్యం చెప్పే సందర్భంలో ఈ పాటను చిత్రీకరించారు. 'భూ అంటూ భూతం..' పాటను అజనీష్ లోకనాథ్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేయగా, అనురాగ్ కులకర్ణి, అక్షిత పోల ఆకట్టుకునేలా పాడారు. సింహాచలం మన్నేలా లిరిక్స్ రాశారు. 'భూ అంటూ భూతం..' పాట ఎలా ఉందో చూస్తే – 'భూ అంటూ భూతం వస్తే ఆగకే అమ్మాడీ, ఛూ మంత్రం వేసి దాంతో బొమ్మలాటలాడాలి. భూ అంటూ భూతం వస్తే ఆగకే అమ్మాడీ, ఛూ మంత్రం వేసి దాంతో బొమ్మలాటలాడాలి..పుట్టగానే నేరుగా నువు పరుగెత్తలే, పట్టుకుంటూ పడుతూ నడకేనేర్చావే, భయపడి అడుగు ఆపకే..అంటూ సాగుతుందీ పాట.



# ప్యారడైజ్ లక్ష్యానికి అనుకోని బ్రేకులు

న్యాచురల్ స్టార్ నాని కెరీర్ లోనే అతి పెద్ద ప్యాన్ ఇండియా మూవీగా రూపొందుతున్న ది ప్యారడైజ్ ముందు లాక్ చేసుకున్న విడుదల తేదీ మార్చ్ 26. ఒక రోజు గ్యాప్ తో రామ్ చరణ్ పెద్ది వస్తున్నా సరే వెనక్కు తగ్గకూడదని తొలుత నిర్ణయించుకున్నారు. కానీ తాజా పరిణామాలు ప్యారడైజ్ కు బ్రేక్స్ లా మారుతున్నాయని ఇన్ సైడ్ టాక్. ఇప్పటికే కొంత భాగం షూటింగ్ జరిగినప్పటికీ ఇంకొందరు కీలక ఆర్టిస్టుల డేట్లు అందుబాటులో లేకపోవడంతో పాటు సెట్ వర్క్ మరింత మెరుగు పరచాలనే ఉద్దేశంతో చిన్నవిరామం ఇచ్చారని, తిరిగి జూలై లేదా ఆగస్ట్ లో పునఃప్రారంభమవుతుందని అంతర్గత సమాచారం.ఒకవేళ ఇది నిజమైతే ప్యారడైజ్ మార్చ్ లో రావడం కష్టం. వేసవికి వెళ్లిపోవాల్సి ఉంటుంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల వేగంగా తీయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ పరిస్థితులు దానికి సహకరించడం లేదని వినికిడి. నాని కూడా ఎలాంటి కమిట్ మెంట్స్ లేకుండా పూర్తిగా దీనికే అంకితమవుతున్నాడు. బయట ప్రచారం జరుగుతున్నట్టు ఇంకా ఓటిటి డీల్ కాలేదని తెలిసింది. నెట్ ఫ్లిక్స్ రెడీగా ఉన్నా రేట్ విషయంలో కంక్లూజన్ కు రాలేదని అంటున్నారు. చాలా ముఖ్యమైన పాత్రకు మోహన్ బాబుని తీసుకున్నారనే వార్త కూడా అధికారిక ధృవీకరణ దక్కించుకోలేదు. నెలల తరబడి ఇది గాసిప్ గానే ఫిలిం నగర్ వర్గాల్లో తిరుగుతోంది. ఒకరకంగా చెప్పాలంటే భారీ పొటెన్షియల్ ఉన్న పెద్ది, ది ప్యారడైజ్ లు క్లాష్ లేకుండా సోలోగా రావడమే మంచిది. ఒకపక్క పెద్దిని దర్శకుడు బుచ్చిబాబు పరుగులు పెట్టిస్తున్నారు. ఇంకా చాలా టైం ఉన్నప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్, ప్రమోషన్లకు ఎక్కువ సమయం దొరికేలా చూసుకుంటున్నారు. హైప్ పరంగా చూస్తే దీని మీద విపరీతమైన బజ్ వచ్చేసింది.



# ఈ సినిమాకు వెబ్ సిరీస్ ఎందుకు?

ఎంత పెద్ద బడ్జెట్ తో తీసినా ఎంత క్రేజీ క్యాస్టింగ్ ఉన్నా కంటెంట్ బాలేకపోతే ప్రేక్షకులు నిర్మోహమాటంగా మొదటి షోకే తిరస్కరించే రోజులివి. తెరవెనుక 24 క్రాఫ్ట్స్ ఎంత కష్టపడ్డారనేది ఆడియన్స్ కి అనవసరం. తన టికెట్ డబ్బుకు, సమయానికి న్యాయం చేశారా లేదా అనేది మాత్రమే చూసుకుంటాడు. ఉద్దేశపూర్వకంగా ఏదైనా సినిమాని చంపడం సోషల్ మీడియా జమానాలో అయ్యే పని కాదు. కానీ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ మాత్రం ఈ వాస్తవాన్ని అంగీకరించేందుకు ఇష్టపడటం లేదు. సూర్యతో తీసిన రెట్రో మంచి చిత్రమని, థియేటర్లకు వెళ్ళినప్పుడు ఆడియన్స్ తనకు చెప్పారని మళ్ళీ అదే క్యాసెట్ వినిపిస్తున్నారు.రెట్రోని 40 నుంచి 50 నిమిషాల వరకు ఒక్కో ఎపిసోడ్ కి నిడివి పెట్టి వెబ్ సిరీస్ లా రిలీజ్ చేసే ఆలోచన ఉందని, కానీ నెట్ ఫ్లిక్స్ నుంచి అంత సానుకూల స్పందన రాలేదని చెప్పుకొచ్చారు. కొందరు ఉద్దేశపూర్వకంగా డబ్బులు ఖర్చు పెట్టి సినిమాలను నెగటివ్ చేస్తున్నారని, అలాంటి వాళ్లకు రెట్రో బలైపోయిందని అన్నారు. అసలు ఎవరి ప్రభావం లేని సామాన్య ప్రేక్షకులు, అభిమానులకు సైతం రెట్రో నచ్చలేదు. కలెక్షన్లలోనూ అది బయట పడింది. నిజంగా కథలో దమ్ముంటే ఎవరూ ఎవరిని ఆపలేరని చాలా సినిమాలు ఋజువు చేశాయి. కానీ కార్తీక్ సుబ్బరాజ్ ఇవన్నీ ఒప్పుకోవడానికి ససేమిరా అంటున్నారు. ఇప్పుడు చేసిన పొరపాట్లు ఏవో గుర్తిస్తే భవిష్యత్తు అవి రిపీట్ కాకుండా చూసుకోవచ్చు. అలా కాకుండా నేనో క్లాసిక్ తీశాను, కావాలని చంపేశారు అంటే ఎవరూ సానుభూతి చూపరు. కంగువ టైంలోనూ సూర్య భార్య జ్యోతిక ఇదే తరహాలో బాగున్న సినిమాని కిల్ చేశారని, ఎంత కష్టపడి తీశారో మీకు తెలుసా అంటూ సీరియస్ గానే నిలదీశారు.

# బాహుబలిలో తమన్నాకి డూప్‌గా బిగ్ బాస్ భామ.. వద్దన్నా కూడా!

ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన క్రేజీ ప్రాజెక్ట్ బాహుబలి ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రభాస్, రానా, తమన్నా, అనుష్క, నాజర్ ప్రధాన పాత్రలలో ఈ చిత్రం రూపొందింది. ఈ చిత్రం తెలుగు సినిమా ఖ్యాతిని పెంచింది. అనేక రికార్డులు తిరగరాసింది. రెండు పార్ట్‌లుగా రూపొందిన ఈ చిత్రం హాలీవుడ్ ప్రముఖులని సైతం ఆశ్చర్యపరిచింది. అయితే ఈ చిత్రంలో తమన్నాకి డూప్‌గా బిగ్ బాస్ భామ భాను శ్రీ నటించిందట. ఈ విషయాన్ని తాజా ఇంటర్వ్యూలో తెలియజేసింది భాను. బాహుబలి సినిమాలో తమన్నా ఫ్రెండ్స్ లో ఒక క్యారెక్టర్ చేసిన భాను శ్రీ తమన్నా డూప్‌గా కూడా చేసినట్టు పేర్కొంది. నేను డ్యాన్సర్ గా చేస్తున్నప్పుడు తమన్నాకు డూప్ గా చేయమని ఆఫర్ ఇచ్చారు. అయితే అది బాహుబలి సినిమా అని నాకు తెలీదు. మొదట చేయను అని చెప్పాను. ఆ తర్వాత వాళ్ళు రెమ్యునరేషన్ బాగా పెంచడంతో ఓకే చెప్పాను. సెట్ కి వెళ్ళాక అది బాహుబలి సినిమా అని తెలిసింది. 17 రోజులు తమన్నాకు డూప్ గా నటించాను. ఆ తర్వాత నా యాటిట్యూడ్, యాక్టింగ్ చూసి తమన్నా ఫ్రెండ్ క్యారెక్టర్ కి తీసుకున్నారని పేర్కొంది భాను శ్రీ. ఈ అమ్మడు బిగ్ బాస్ తర్వాత ఢీ షోలో మెంటర్ గా చేసింది కానీ కొన్ని ఎపిసోడ్స్ తర్వాత మధ్యలోనే వెళ్ళిపోయింది.అందుకు గల కారణం కూడా తాజా ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. బిగ్ బాస్ తర్వాత ఢీ ఆఫర్ వస్తే బిగ్ బాస్ టీమ్ కి చెప్పే ఆ షో చేశాను. కానీ అయిదు ఎపిసోడ్స్ పూర్తి అయిన తర్వాత నాకు ఫోన్ చేసి మీరు ఆ షో చేయొద్దు అన్నారు. నేను మీకు చెప్పినప్పుడు ఒకే అన్నారు కదా, అందుకే చేస్తున్నాను అని చెప్పాను. అయితే మా రీజన్స్ మాకు ఉన్నాయి. అగ్రిమెంట్ లో మీరు వేరే ఛానల్ షోలు చేయొద్దు అని ఉంది కదా అన్నారు. దాంతో మధ్యలో వెళ్ళిపోయా. నేను డ్యాన్సర్ గా కెరీర్ మొదలుపెట్టి ఢీలో ఒక డ్యాన్స్ టీమ్ కి మెంబర్ అంటే చాలా సంతోషంగా ఫీల్ అయ్యాను. కాని మధ్యలోనే వెళ్లిపోవాల్సి రావడం చాలా బాధ కలిగించిందని భాను శ్రీ ఇంటర్వ్యూలో పేర్కొంది.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,